DD9 వార్త
తెలుగు దినపత్రిక
www.dd9vaartha.com
సంపుటి : 01 సంచిక : 101 గురువారం, నవంబర్ 27, 2025, పేజీలు - 10 వెల : 3/-

## మంచిమాట

దేవాలయాలలో విగ్రహాలలోకాక నిరుపేదలలో బలహీనులలో ఆపన్నులలో భగవంతుడిని దర్శించేవారంటేనే దేవుడికి ఇష్టం. సాటిమనిషికి సాయం చేయనివాడు భగవంతుడిని బంగారుపూలతో పూజించినా వ్యర్థమే.

# బీసీలకు మోసం జరుగుతుంటే బీఆర్ఎస్ నుంచి నో రియాక్షన్

**హైదరాబాద్, నవంబర్ 26:** అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలం గాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు.

## 28న అమరావతికి నిర్మలా సీతారామన్

- పలు నూతన భవనాలకు శంకుస్థాపన


2లో

## హాంగ్‌కాంగ్‌లోని భారీ అగ్నిప్రమాదం

- 35 అంతస్తుల భవనంలో మంటలు
- 13 మంది దుర్మరణం


2లో



## గ్రామాలకు పల్లెపండుగ 2.0

- రూ. 6787 కోట్లతో అభివృద్ధి
- ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి,నవంబర్ 26 :** 'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం మిగతా2లో...

# నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

- విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటు
- ఇలాగైతే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది
- తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు






**హైదరాబాద్,నవంబర్ 26 :** రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మిగతా2లో...





## నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

- ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం
- ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సూచన

**హైదరాబాద్,నవంబర్ 26 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా మిగతా2లో...

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

- అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు
- 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం
- రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ, 26 :** దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని మిగతా2లో...



# అవినీతి అనకొండ సిఎం రేవంత్

- మున్సిపాలిటీల విలీనం దారుణం
- మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆర్

**వరంగల్,నవంబర్ 26 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నద మ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్‌ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. మిగతా2లో...

## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

- హాజరైన మంత్రులు, ప్రముఖులు


2లో

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

- వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ
- అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్



**హైదరాబాద్, 26 :** తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాన్ నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుం దన్నారు. ఇది భారతదేశంలో LEAP ఇంజిన్‌ల మొట్ట మొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (MRO)సెంటర్ అని తెలిపారు. రూ. 1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను మిగతా2లో...

## వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

- పశ్చిమ వాయువ్య దిశగా పయనం
- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన


2లో

## కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా...

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,నవంబర్ 26 :** అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగా ణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాల యంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడు తూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. మిగతా2లో...

# గ్రామాలకు పల్లెపండుగ 2.0

(మొదటి పేజీ తరువాయి)

చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. బహిరంగసభలో మాట్లాడారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలో మీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామని గుర్తుచేశారు.గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు.

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం.ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# అవినీతి అనకొండ సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తు న్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకు వచ్చారు. పరిశ్రమలకు కేటాయి ంచిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయిం చాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూము లిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకా లి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరా బాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి, అపార్ట్ మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకో వడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు' అని ఆరోపిం చారు. 'హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి 'అవినీతి అనకొండ' అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమి టంటే.. రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు' అంటూ ధ్వజమెత్తారు.

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

- పశ్చిమ వాయువ్య దిశగా పయనం
- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన



**హైదరాబాద్,నవంబర్ 26 :** తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక-నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది.

# కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా...

(మొదటి పేజీ తరువాయి)

బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు.21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు.ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

# 28న అమరావతికి నిర్మలా సీతారామన్

**అమరావతి,నవంబర్ 26 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు.. వివిధ సంస్థల ఆఫీసులు కూడా రెడీ అవుతున్నాయి.. ఇక, ఆర్బీఐ సహా పలు జాతీయ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా అమరావతిలో రానున్న రోజుల్లో తమ కార్యకలాపాల నిర్వహణ కోసం సిద్ధం అవుతున్నాయి.. వాటికి అనుగుణంగా ఇప్పుడు కొత్త భవనాలను నిర్మించనున్నారు.. 28న రాజధాని అమరావతిలో పర్యటించనున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. రాజధాని అమరావతిలో ఆర్‌బిఐ సహా 25 జాతీయ, ప్రయివేట్, ప్రభుత్వ రంగ బ్యాంక్‌లకు సంబంధించిన నూతన భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు.. అన్ని బ్యాంకులకు ఒకేసారి శంకుస్థాపన చేయనున్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్..ఇక, నిర్మలా సీతారామన్ పర్యటన నేపథ్యంలో.. CRDA ప్రధాన కార్యాలయం వద్ద సభా వేదిక ఏర్పాటు చేయనున్నారు.. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారాయణ, నారా లోకేష్ హాజరుకానున్నారు. ఇప్పటికే వివిధ బ్యాంకులకు భూ కేటాయింపులు చేసింది జ=ణూ.. బ్యాంకులతో పాటు.. అధికారుల నివాస భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు.. ఇప్పటి వరకు కేవలం ఏపీ ప్రభుత్వం భవనాలు మాత్రమే నిర్మాణం జరుగుతుండగా.. ఇప్పుడు అన్ని ప్రధాన బ్యాంక్ కార్యాలయాల నిర్మాణం ప్రారంభం కాబోతుంది.. ఈ నేపథ్యంలో అమరావతిలో ఆర్థిక కార్యకలాపాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వం.. ముందుకు సాగుతోంది.

# హాంగ్‌కాంగ్‌లోని భారీ అగ్ని ప్రమాదం

**హాంగ్‌కాంగ్,నవంబర్ 26 :** హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల హౌసింగ్ కాంప్లెక్స్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 13 మంది మృతి చెందారు. మరికొందరు మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే తొమ్మిది మంది మరణించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం నుంచి బయ టపడిన హౌసింగ్ కాంప్లెక్స్‌లోని వందలాది మందిని తాత్కాలిక ఆశ్రయాలకు తరలించారు. థాయ్ పో జిల్లాలోని ఆకాశహర్మ్యాల్లో బుధవారం మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాప్తి చెంది ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఆ నివాస సముదాయంలో సుమారు 2,000 ఇళ్లు ఉన్నాయని, అందులో కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనను 4వ నెంబరు ప్రమాదంగా అధికారులు ప్రకటించారు. పరిస్థితి ప్రకటించిన ప్పుడు భారీ స్థాయిలో ఫైరింజన్లు, సిబ్బందిని మోహరించవలసి ఉంటుంది. ఈ నివాస సమదాయంలో దాదాపు 4,800 మంది నివసిస్తున్నారు. 128 అగ్నిమాపక వాహనాలు, 57 అంబులెన్సుల ను ఘట నా స్థలానికి తరలించారు.మంటల్లో చిక్కుకున్నవారిలోవృద్ధులుఅధికంగాఉన్నట్లు అధికారులు తెలిపారు.

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడిం చారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు.30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు.

# నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

(మొదటి పేజీ తరువాయి)

మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.


# నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై చర్చించారు.

# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

**హైదరాబాద్,నవంబర్ 26 :** తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హాడావిడి మొదలైంది.



ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్ ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు.మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై పంచ్ లు వేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందంటూ ట్వీట్ చేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ యావత్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంకు మంత్రులు శ్రీధర్ బాబు, అజరుద్దీన్ తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారు. ఎన్నికల అధికారులు నవీన్ యాదవ్ గెలుపుని అధికారికంగా ప్రకటించారు. మరోవైపు.. తనపై ఎంత చెడుగా ప్రచారం చేసిన కూడా భారీ మెజార్టీతో గెలపించిన ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# రాజ్యాంగ రక్షణ బాధ్యత మన అందరిదీ

- బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా మండల అధ్యక్షుడు పాటిల్ భీమ్రావు



**బోథ్,నవంబర్26(%ణణ%9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రంలోబుధవారం రోజు 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బీసీ, మైనారిటీ సంఘాల అధ్వర్యంలో 76 వ భారత రాజ్యాంగ దినోత్సవంఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని రాజ్యాంగాన్ని మార్చాలని ఆలోచన రాజ్యాంగ వ్యతిరేక పార్టీలు మానుకోవాలని, లౌకిక భారతదేశంలో అన్ని వర్గాలకు జనాభా నిష్పత్తిన రావలసిన వాటా వారికి దక్కాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండి యా బోథ్ మండల అధ్యక్షులు అమృత్రావ్ పాటిల్ , బిసి సంఘం నాయకులు గాజుల పోతన్న, లోలపు పోశెట్టి, రిటైర్డ్ ఆర్మీ ఇర్ల సాయన్నముస్లిం నాయకులుమహిమూద్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో జరుగుతున్న ఘోరాలను అరికట్టాలి ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత



**నవంబర్ 26 నిజామాబాద్ (డి డి 9 వార్త)** మహిళలపై జరుగుతున్న హత్యలను నివారించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు.నవీపేట్ మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఆకుల అనంత సోని అనే మహిళను మద్యం మత్తులో పాండవుల సాగర్ అనే వ్యక్తి హత్య చేసి పారిపోయాడని వెంటనే హంతకుడిని పట్టుకొని చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మహిళలపై హత్యలు, ఆత్యాచారాలు అధికంగా మద్యం మత్తులోనే జరుగుతున్నాయని ఇటువంటి దాడులు అరికట్టేందుకు యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టాలని లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నాయక్ వాడి రమ, మండల కమిటీ సభ్యులు గంగామణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత సమగ్రతను కాపాడే గొప్ప గ్రంథం భారత రాజ్యాంగం



**నవంబర్ 26 నిజామాబాద్ డి డి 9 వార్త** కమ్మర్ పల్లి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు అనంతరం భారత రాజ్యాంగ పీఠికను చదువుతూ ఎల్లప్పుడు అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు భారత్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకర విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అంటే భారత పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ సమానత్వం,జాతీయ ఐక్యతను సమగ్రతను కాపాడే గొప్ప గ్రంథం, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే భారతదేశ విప్లవాని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలెపు నర్సయ్య మాజీ ఎంపీటీసీ సుధాకర్ అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ నిమ్మ రాజేంద్రప్రసాద్ అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీల కార్యవర్గ సభ్యులు గుర్రం నరేష్ సంజయ్ వినయ్ మహేష్ కృష్ణమూర్తి గంగాధర్ రామాంజనేయులు దీపక్ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 76వ రాజ్యాంగ ప్రవేశిక దినోత్సవ వేడుకలు





**నిజామాబాద్, నవంబర్ 26(డీడీ9 వార్త) :** 76వ భారత రాజ్యాంగ ప్రవేశిక సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ సాయి చైతన్య ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్క్వార్టర్స్ లో ప్రవేశిక కార్యక్రమం బుధవారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు డీసీపీ (ఎ.ఆర్) రామచందర్ రావు సమన్వయంతో రాజ్యాంగ ప్రవేశిక యొక్క చారిత్రక నేపథ్యం, దాని రూపకల్పన వెనుక ఉన్న ఉద్దేశాలు, రాజ్యాంగం ప్రతి భారతీయుడికి అందించిన హక్కులు, బాధ్యతలను పోలీస్ సిబ్బందికి వివరించారు. రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి పునాదని ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం అందరితో కలిసి రాజ్యాంగ ప్రవేశికను ఘనంగా పఠించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు తిరుపతి (వెల్ఫేర్), సతీష్ (హోమ్ గార్డ్స్), ఆఫీస్ సూపరింటెండెంట్ బషీర్, భరోసా సెంటర్ సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, సి.సి.ఆర్.బి, పోలీస్ కంట్రోల్ రూమ్, ఐటి కోర్, కమ్యూనికేషన్స్ మరియు హోమ్ గార్డ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హత్య కేసును 20 గంటల్లోనే ఛేధించిన నిజామాబాద్ పోలీసులు

- సీసీ కెమెరా ఆధారాలు కీలకం : నిందితుడు అరెస్టు
- పోలీసు సిబ్బందిని అభినందించిన కమిషనర్



**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 26(డీడీ9 వార్త) :** నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఈ నెల 24న జరిగిన మహిళ హత్య కేసును నిజామాబాద్ నార్త్ రూరల్ సర్కిల్ పోలీసులు కేవలం 20 గంటల్లోనే వేగవంతంగా ఛేధించారు. సీసీ కెమెరా ఆధారాలు, సాంకేతిక విశ్లేషణ, పలు కోణాల్లో విచారణలతో నిందితుడిని గుర్తించి బుధవారం నిజామాబాద్ బస్ స్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన నిందితుడు మృతురాలి బంధువులైన కుమారు ఏ పాండవల సాగర్, తండ్రి పోశెట్టి, మోసా గ్రామం. విచారణలో నిందితుడు అంగీకరించిన వివరాల ప్రకారం గృహ నిర్మాణానికి డబ్బులు అవసరం కావడంతో మేనకోడలు ఆకుల అనంత ఏ సోనీ ఇంటికి వెళ్లి, ఆమె ఒంటరిగా ఉన్న సందర్భంలో గొంతు నులిమి హత్య చేసి, చెవుల్లోని కమ్మలు, మాటీలు, మెడలోని పుస్తెల తాడును దొంగిలించాడు. దొంగిలించిన బంగారంలో 1.5 గ్రాముల మాటిని బోధన్ బస్ స్టాండ్లోని ముత్తూట్ ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి ?12,500/- రుణం పొందగా, మిగిలిన 13.5 గ్రాముల పుస్తెలు తాడును తన వద్ద దాచుకున్నాడు. హత్య అనంతరం మృతదేహాన్ని గదిలో దాచిపెట్టి పరారైన నిందితుడిని పోలీసులు ఉదయం పట్టుకుని, అతని వద్ద నుంచి ఒక బంగారు మాటి (1.5 గ్రా), పుస్తెల తాడు (13.5 గ్రా), లావా వైట్ కీప్యాడ్ మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని నిజామాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచారు. కేసు ఛేదనలో నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో ఎస్సైలు తిరుపతి, యాదగిరిగౌడ్, గఫార్, రాజేశ్వర్, క్రైమ్ టీమ్, నవీపేట్ పీఎస్ సిబ్బంది కీలక పాత్ర పోషించగా, వీరందరినీ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అభినందించారు.

## డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు : పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్, నవంబర్ 26(డీడీ9 వార్త) :** మద్యం మత్తులో వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని, తాజా మోటార్ వెహికల్ సవరణ చట్టం%-%2019 ప్రకారం డ్రంకెన్ డ్రైవింగ్ కు భారీ జరిమానాలు, జైలు శిక్షలు విధించబడతాయని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య బుధవారం ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వలన జరుగుతున్న ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మోటార్ వెహికల్ యాక్ట్%-%1988 ప్రకారం సెక్షన్ 185 క్రింద డ్రంకెన్ డ్రైవింగ్ లో పట్టు బడిన వారిపై మొదటిసారి రూ.2 వేల జరిమానా లేదా 6 నెలల జైలు లేదా రెండూ విధించే అవకాశం ఉంది. మొదటి తప్పిదం తర్వాత మూడేళ్లలో మళ్లీ పట్టుబడితే రూ.3 వేల జరిమానా లేదా 6 నెలల జైలు లేదా రెండూ విధించబడతాయి. ప్రస్తుతం అమల్లోకి వచ్చిన మోటార్ వెహికల్ అమెండ్మెంట్ యాక్ట్%-%2019 ప్రకారం శిక్షలు మరింత కఠినతరం అయ్యాయి. ఈ చట్టం ప్రకారం డ్రంకెన్ డ్రైవింగ్ లో మొదటిసారి పట్టుబడిన వారికి రూ.10 వేల జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండూ విధించబడతాయి. రెండోసారి పట్టుబడితే రూ.15,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించనున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రంకెన్ డ్రైవింగ్ ప్రాణాలకు హానికరం మాత్రమే కాక ఇతరుల ప్రాణానికీ ప్రమాదకరమని, ఈ నేపథ్యంలో నగరంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను మరింత కఠినతరం చేయనున్నట్లు కమిషనర్ హెచ్చరించారు

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు బోధన్ డివిజన్‌లో ఏర్పాట్లు పూర్తి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, నవంబర్ 26(డీడీ9 వార్త) :** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి బోధన్ డివిజన్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, అదనపు రిటర్నింగ్ అధికారులకు అవసరమైన ఎన్నికల సామాగ్రి అందజేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి దశలో కూడా లాజిస్టిక్ ఏర్పాట్లు దృఢంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. డీఎల్పీఓ మాట్లాడుతూ.. బోధన్ డివిజన్‌లోని అన్ని మండల పరిషత్ కార్యాలయాలకు గ్రామపంచాయతీ ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని అప్పగించామని, అధికారులందరికీ ఎన్నికల విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చామని తెలిపారు. ఈ సమావేశంలో బోధన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిషోర్, మధుకర్, పాల్గొన్నారు.

## సర్వీస్ రివాల్వర్ ను తాకట్టు పెట్టిన అంబర్ పేట్ ఎస్ఐ



**హైదరాబాద్,నవంబర్ 26(%ణణ%9వార్త):-** అంబర్ పేట ఎస్ఐ భాను ప్రకాష్ సర్వీస్ రివాల్వర్ కనిపించడంలేదు. ఎస్ఐ భాను నిర్లక్ష్యంగా వ్యవహ రించి తన సర్వీస్ రివాల్వర్ ను పోగొట్టుకున్నాడు. గతంలో ఇదే పోలీస్ స్టేషన్ లో డీఎస్ఐగా భాను విధులు నిర్వహించాడు. డీఎస్ఐ గా ఉన్న సమయంలో పలు కేసులకు సంబంధించి రికవరీ చేసిన దొంగ బంగారాన్ని కుదువ పెట్టినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. బంగారంతో పాటు రివాల్వర్ ను సైతం డబ్బుల కోసం తాకట్టు పెట్టినట్లు అనుమానాలు ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందు లతోనే ఎస్సై ఈ పని చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. బెట్టింగ్లో భారీగా డబ్బు పోగొట్టుకొని తన సర్వీస్ రివాల్వర్ కూడా తాకట్టు పెట్టి ఉంట ారని అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఎస్ఐ భాను ప్రకాష్ పై అంబర్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ఐ భాను కుటుంబ సభ్యులు, స్నేహితులను ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారి స్తున్నారు. భాను ప్రకాష్ పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు.

## గోదావరి పుష్కరాలకు ముహుర్తం ఖరారు



**(%ణణ%9వార్త న్యూస్ నెట్ వర్క్)**2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణ.ముందస్తుగానే గోదావరి పుష్కరాల కోసం నిధులు కేటాయించిన కేంద్రం.ఇప్పటికే పుష్కరాల కోసం రూ.100 కోట్లను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.

## సర్పంచి/వార్డ్ మెంబర్ ఎలక్షన్స్ లలో నామినేషన్ వేసే వ్యక్తి పొందు పర్చాల్సిన ధ్రువీకరణ


**బోథ్,నవంబర్26(%ణణ%9వార్త):-** ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో సర్పంచ్ /వార్డు సభ్యులకు సూచనలు 21 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.అభ్యర్థి %ఒ% ప్రతిపాదకుడు సంతకం చేసిన నామినేషన్‌ఉదయం10.30గంటల నుంచి 5 గంటలలోపు సమర్పించాలి.ప్రతిపాదకుడు ఖచ్చితంగా సంబంధిత వార్డు ఓటరు జాబితాలో నమోదుఅయి ఉండాలి. అభ్యర్థి ఆ గ్రామంలో ఓటరుగా నమోదు అయి ఉండాలి.అభ్యర్థి ప్రతిపాదకుడు ఇంటి శిస్తూ కట్టి గ్రామ పంచాయతీ నుంచి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవాలి.డిపాజిట్ రుసుము సర్పంచ్ అభ్యర్థికి రూపాయలు 2000లు వార్డు అభ్యర్థికి రూపాయలు 500లు.ఎస్సీ,ఎస్టీ,బిసి కుల ధృవీకరణ ఇవ్వాలి లేదంటే నామినేషన్ పత్రం లోని పార్ట్ లో డిప్యూటీ తహసీల్దార్ సంతకం చేయించాలి. రిజర్వుడు కేటగిరి అభ్యర్థుల డిపాజిట్ రుసుము సర్పంచి అభ్యర్థికి రూపాయలు 1000లు వార్డు అభ్యర్థికిరూపాయలు 250లు.ఇద్దరు సాక్షుల స్వీయ ధృవీకరణ అన్ని గడులు పూరించి ఇవ్వాలి.రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల ఖర్చు ఖాతా నిర్వహిస్తానని చెప్పే డిక్లరేషన్ పై సంతకం చేసి ఇవ్వాలి. అభ్యర్థి తన గుర్తింపు కార్డుకొరకుఫొ టోనుసమర్పించాలి.నిర్ణీత రోజున నిర్ణీత సమయానికి రిటర్నింగ్ ఆఫీసర్ ఎదురుగా హాజరు కావాలి.

## గూగుల్ మీట్ సేవల్లో అంతరాయం మీటింగ్‌లకు జాయిన్ కాలేక యూజర్ల గగ్గోలు

**హైదరాబాద్, నవంబర్ 26(%ణణ%9వార్త):-** గూగుల్ మీట్‌లో ఎదురైన సమస్యలపై యూజర్లు 'ఎక్స్' (గతంలో ట్విటర్) వేదికగా తమ నిరాశను, అసంతృప్తిని పంచుకున్నారు. కాగా, గూగుల్ మీట్ డౌన్ కావడంపై కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో తమదైన శైలిలో ఫన్నీ కామెంట్లు చేశారుగూగుల్ మీట్ సేవలు బుధవారం దేశవ్యాప్తంగా ఒక్కసారిగా నిలిచిపోయాయి. ఆన్‌లైన్ మీటింగ్‌లకు అటెండ్ కావడానికి ప్రయత్నించిన వేలాది మంది యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ %ణశీఎఅవఏశీశీ.అఆ% ప్రకారం, గూగుల్ మీట్‌లో కనెక్టివిటీ సమస్యలకు సంబంధించి దాదాపు 2,000 ఫిర్యాదులు నమోదు అయ్యాయి. మీటింగ్స్‌లో చేరేందుకు ప్రయత్నించిన యూజర్లకు స్క్రీన్‌పై ఒక ఎర్రర్ మెసేజ్ కనిపించింది దట్ ఈజ్ అన్ ఎర్రర్. సర్వర్ తాత్కాలిక లోపాన్ని ఎదుర్కొంటోంది. మీ అభ్యర్థనను పూర్తి చేయలేకపోయాము. దయచేసి 30 సెకన్లలో మళ్లీ ప్రయత్నించండి' అనే సందేశాన్ని చూపించింది. గూగుల్ మీట్‌లో ఎదురైనసమస్యలపైయూజర్లు'ఎక్స్' (గతంలో ట్విటర్) వేదికగా తమనిరాశను, అసంతృప్తిని పంచుకున్నారు. కాగా, గూగుల్ మీట్ డౌన్ కావడంపై కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలోతమదైన శైలిలో ఫన్నీ కామెంట్లు చేశారు .తనకు పని చేయాలనే కోరిక వచ్చి పోకముందే, గూగుల్ మీట్ క్రాష్ అయ్యిందని ఒక యూజర్ కామెంట్ చేశారు . గూగుల్ మీట్ ఓపెన్ కావడం లేదని, తనకు ఇంత స్వేచ్ఛ ఎప్పుడూ దొరకలేదని మరొకరు ఫన్నీగా పేర్కొన్నారు. తన సంస్థలో అందరికీ గూగుల్ మీట్ డౌన్ అయ్యిందని, కానీ తనకు మాత్రం బాగానే ఉందని మరొకరు తెలిపారు. 'గూగుల్ మీట్ ఆగిపోయింది, కార్పొరేట్ ప్రపంచం బాగానే ఉందా' అని మరొకరు ప్రశ్నించారు.

## మహా భాగ్యనగరం 55 చ.కి.మీ. నుంచి 2000 చ.కి.మీ.

**హైదరాబాద్ :** ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి, ఏకరూప పరిపాలనే లక్ష్యంగా రాజధానిని ప్రపంచ స్థాయి మౌలిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర సర్కార్ శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కలిపి 27 పట్టణ స్థానిక సంస్థలను(యూఎల్‌బీ) జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు సమాయత్తమైంది. 650 చ.కి.మీ పరిధిలో ఉన్న జీహెచ్‌ఎంసీని 2 వేల చ.కి.మీ పరిధికి విస్తరించేందుకు చర్యలు ప్రారంభించింది. ఈ విషయంపై అధ్యయనం చేపట్టి, సూచనలు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన మంగళవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశం ఆమోదించింది. ఈ నగరాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రిమండలి తీసుకున్న నిర్ణయంపై నేతలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల విలీనంతో మొదలు : ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఒకే నగరమనే ప్రక్రియ అంచెలంచెలుగా జరుగుతోంది. సెప్టెంబరు 2, 2024లో ఆర్డినెన్స్ ద్వారా 51 గ్రామ పంచాయతీలను ప్రభుత్వం చుట్టు పక్కలున్న పట్టణ స్థానిక సంస్థ(యూఎల్‌బీ)ల్లో విలీనం చేసింది. ఆయా 27 యూఎల్‌బీల పాలకమండళ్ల పదవీ కాలం జనవరి, 2025లో పూర్తయింది. జీహెచ్‌ఎంసీ పాలకమండలి పదవీ కాలం ఫిబ్రవరి 11, 2026తో ముగియనుంది. ప్రస్తుత పాలకమండలి విలీనంపై ఎలాంటి అభిప్రాయం తెలిపినప్పటికీ తర్వాత




జీహెచ్‌ఎంసీలో నియమితులయ్యే ప్రత్యేక కమిషనర్ శివారులోని 27 యూఎల్‌బీల విలీనాన్ని ఆమోదిస్తారు. అసలైన సవాలు అప్పుడే : శివారు ప్రాంతాలను విలీనం చేయడమంటే జీహెచ్‌ఎంసీ హద్దులను ఓఆర్‌ఆర్ వరకు విస్తరించడం. కానీ అది జరగాలంటే విశాల నగరాన్ని ఎన్ని సర్కిళ్లు, డివిజన్లు, జోన్లుగా విభజించాలి జనాభా విభజన, ఆదాయ వనరుల పంపకం వంటి అంశాలపై సమగ్ర చర్చ జరగాలి. రాజకీయ, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని సర్కార్? తదుపరి నిర్ణయం తీసుకుంటుందని అధికారులు చెబుతున్నారు. పెరిగిన జీహెచ్‌ఎంసీ విస్తీర్ణం : హైదరాబాద్‌లో నిజాం నవాబుల పాలన నుంచి ఇప్పటివరకూ అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోంది. ఔటర్ రింగ్ లోపల ఉన్న 20 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లు బల్దియాలో విలీనమయ్యే ప్రక్రియకు అడుగుపడడంతో జీహెచ్ ఎంసీ విస్తీర్ణం మరింత పెరిగింది. 55 చ.కి.మీ విస్తీర్ణంతో మొద లైన ఈ మహానగరం అభివృద్ధి ప్రణాళిక నేడు 2 వేల చదరపు కిలోమీటర్లకు విస్తరిస్తోందంటే ఏ స్థాయిలో విస్తీర్ణం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఈ నిర్ణయం ఎందుకంటే : ఓఆర్‌ఆర్ పరిధిలోని ప్రాంతాలన్నింటినీ టీసీయూఆర్‌తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్‌గా పేర్కొంటూ ఒకే గొడుకు కింద అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. కా టీసీయూఆర్?లో ప్రస్తుతం నాలుగు రకాల పాలన ఉంది. ఈ వ్యత్యాసాలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై త్వరలోనే జీవో నెం.570 ప్రకారం వార్డుల పునర్విభజన చేపడతామని ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్ల ప్రశ్నలకు కమిషనర్? ఆర్వీ కర్ణన్? సమాధానం ఇచ్చారు.

## తెలంగాణ హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్ల సంఖ్య పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేసిన హైకోర్టు.. ఈసందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో ఇదే వేగంతో మద్యం దుకాణాల సంఖ్య పెరిగితే.. త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని వ్యాఖ్యానించింది. అయితే రాష్ట్రంలో మద్యం వినియోగం, దుకాణాల సంఖ్య విషయంలో హైకోర్టు పాత్ర చాలా తక్కువ అని కోర్టు తెలిపింది. అసలింతకు కోర్టు ఈ వ్యాఖ్యలు ఎందుకు చేసింది అంటే.

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేశారు. దీనిపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మద్యం దుకాణాన్ని అక్కడి నుంచి తరలించాలని సూచించారు. కానీ వారి మాటలను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కాలనీ వాసులు ఈ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌ని విచారించిన జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలో ఇలా ఇష్టానుసారంగా మద్యం దుకాణాలను పెంచుకుంటూ పోతే.. త్వరలోనే తెలంగాణ రాష్ట్రానికి



కొత్త పేరు పెట్టల్సి వస్తుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అలానే రాష్ట్రంలో మద్యం షాపుల నియంత్రణ మీద తమకు పూర్తి అధికారాలు లేవని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు తెలిపింది. అయినప్పటికీ ఈ అంశంలో తాము విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు ఆదేశాలు జారీ చేయగలమని కోర్టు స్పష్టం చేసింది. ఇప్పటికే రోడ్ల పైకి మద్యం షాపులు కనిపించకుండా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసినా.. వాటిని కనీసం పట్టించుకోవడం లేదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక నాగారం మున్సిపాలిటీలో జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయడంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర మున్సిపల్, ఎక్సైజ్ అధికారులతో పాటు.. షాపు ఏర్పాటు చేసిన వారికి కూడా తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే హైకోర్టు చేసిన వ్యాఖ్యలపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఎందుకంటే రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో జనవాసాల మధ్యే మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటిని తొలగించాలని విన్నవించినా పెద్దగా లాభం లేకుండా పోతుంది. కొన్ని చోట్ల షాపు యజమానులు.. ప్రజల మీదే దాడికి దిగుతున్నారు. ఈక్రమంలో హైకోర్టు తీర్పు ఆసక్తికరంగా మారింది.

## మగుండంలో కొత్తగా 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**రామగుండం :** రానున్న రోజుల్లో విద్యుత్? కొరతను అరికట్టటానికి రామగుండంలో నూతనంగా 800 మెగావాట్ల థర్మల్? ప్లాంట్? నిర్మాణానికి రాష్ట్రం శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా హరిత ఇంధనాన్ని ప్రైవేటు కంపెనీల నుంచి కొనాలని ప్రభుత్వం భావిస్తోంది. థర్మల్ ప్లాంట్ల నిర్మాణానికి ఎన్టీపీసీకి, జెన్‌కోకు వంటి సంస్థలకు అవకాశం కల్పిస్తున్నారు. ఈ రెండు కంపెనీలలో ఏది తక్కువ ఖర్చుతో ప్లాంటు తయారు చేసి, తక్కువ రేటుకు కరెంటు ఇస్తామంటే దానికే అవకాశం ఇవ్వనున్నారు. మక్తల్, పాల్వంచలలోనూ ఎన్టీపీసీ, జెన్‌కో ఆధ్వర్యంలో విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు మంత్రివర్గం సూచించింది. ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, విజయ రమణారావులతో కలసి మంత్రి శ్రీధర్‌బాబు సచివాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రివర్గ నిర్ణయాలను వివరించారు. కొత్తగా మరొకటి : రాష్ట్రంలో ఇప్పటికే రెండు విద్యుత్ పంపిణీ



సంస్థలున్నాయి. కొత్తగా మూడోది ఏర్పాటు చేయనున్నారు. దీంతో వ్యవసాయ బోర్లు, బోర్లు, ఎత్తిపోతలు, మిషన్ భగీరథ, రక్షిత మంచినీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన కరెంటు కనెక్షన్లన్నీ కొత్త డిస్కంలోకి వస్తాయి. రాష్ట్రంలో రోజురోజుకీ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేళ్లకు ఎంత కరెంటు అవసరం, ఉత్పత్తి అంచనాలపై మంత్రివర్గం చర్చలు జరిపింది. అధికారులు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించింది. సౌర, పవన, జలవిద్యుత్ వంటివి పునరుద్ధరించగలిగే ఇంధన ఉత్పత్తి, వినియోగాన్నిపెంచేందుకు కేంద్ర ప్రభుత్వం జారిచేసిన సూచనాల ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భూమిని, నీటిని అందిస్తున్న ప్రభుత్వం : రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులను అనుమతించాలని నిర్ణయించింది. ఇప్పటికే డిస్కంల వద్ద ఉన్న ప్రతిపాదనలు, ఒప్పందాలను కూడా మరోసారి పరిశీలన చేస్తారు. అవసరమైన భూమిని, నీటిని కొత్తగా 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్? విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం కంపెనీలకు కేటాయిస్తుంది. ఇక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్తును మన డిస్కంలకే అమ్మాలనే షరతులను పెట్టి మరీ ప్రభుత్వం అనుమతిని ఇస్తుంది. క్లీన్? అండ్ గ్రీన్? ఎనర్జీ పాలసీ : రాష్ట్రంలో భవిష్యత్తులో రాబోయే ఇండస్ట్రీస్, పెట్టుబడులను ఆకర్షించటానికి క్లీన్ అండ్ గ్రీన్ విషయంలో మరొక ముఖ్య నిర్ణయం తీసుకుంది. ఈ పరిశ్రమలు వాటికవే విద్యుత్‌ను సొంతంగా (క్యాప్టివ్) ను ఉత్పత్తి చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. క్యాప్టివ్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తు చేసుకునేవారికి అవకాశాలను ఇస్తుంది. ఉత్పత్తి పై ఎలాంటి పరిమితులు లేవు. పరిశ్రమలకు విధానంలోనే కరెంటు సరఫరా జరుగుతుంది.

## బీఆర్‌ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఫైర్ బుద్ధి మార్చుకోవాలని హితవు

**హైదరాబాద్, నవంబర్ 26:** రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంపై బీఆర్‌ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదంటూ రాష్ట్ర మంత్రి సీతక్క మండిపడ్డారు. ఆడబిడ్డలు, మహిళా సంఘాలు ఎంపిక చేసుకున్న డిజైన్లలోనే చీరలను ఇస్తున్నామని.. దీనిపై బీఆర్‌ఎస్ నాయకులు కలర్ బాగాలేదని, డిజైన్ బాగాలేదని విమర్శలు గుప్పించడం సరికాదన్నారుకేటీఆర్, హరీశ్ రావులే టార్గెట్‌గా. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే హరీశ్ రావులపై తీవ్రంగా ధ్వజమెత్తారు సీతక్క. సహజంగానే ఆడవాళ్లు ఎదుగుతుంటే.. వాళ్లిద్దరూ ఓర్వలేకపోతున్నారన్నారు. ఆడబిడ్డలు చీరలు తీసుకుని ఎంతగానో సంబరపడుతుంటే అవి వాళ్ల కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మహిళలు సంతోషంగా ఉండటంతో వారు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ గతంలో ఇచ్చినట్టుగా.. తామేమీ సూరత్ నుంచి కిలోల లెక్కన తీసుకురాలేదని, సిరిసిల్ల నేతన్నలు తమ చేతులతో



స్వయంగా నేసిన చీరలనే పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలంటే కేటీఆర్, హరీశ్ రావు, కవితలు.. సిరిసిల్ల వెళ్లి అక్కడి చేనేత కార్మికులను అడిగి వివరాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారామె. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎంతో నాణ్యతతో కూడిన చీరలను పంచుతుంటే బీఆర్‌ఎస్ కార్యకర్తలు కావాలనే అవి బాగాలేవని మాట్లాడటం సిరిసిల్ల నేతన్నలను అవమానించినట్లు అవుతుందన్నారు. చీరల్ని కొందరికే ఇస్తున్నామన్న బీఆర్‌ఎస్ నేతల ఆరోపణల్ని ఖండించిన మంత్రి.. మహిళా సంఘాల సభ్యులతో పాటు సభ్యత్వంలేని మహిళలనూ సంఘంలోకి ఆహ్వానిస్తూ చీరలు అందజేస్తున్నామని వివరిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఏం చేసినా.. ప్రతిపక్ష నేతలు ఓర్చుకోవడం లేదని ఆమె మండిపడ్డారు. అలాగే ఫ్రీ బస్సు పెడితే బ్రేక్ డాన్స్ చేసుకోవాలని, మహిళలు కొట్టుకుంటున్నారని దుష్ప్రచారం చేశారని ఆమె గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ నేతలు ఇప్పటికైనా బుద్ధి మార్చుకుంటే బావుంటుందని సూచించారామె. మహిళలకు మంచి జరుగుతుంటే స్వాగతించడం, సంతోషించడం నేర్చుకోవాలని హితవు పలికారు.

## ఇది ప్రజా ప్రభుత్వం కాదు దగా ప్రభుత్వం

**హైదరాబాద్ :** ఇది ప్రజా ప్రభుత్వం కాదని..దగా ప్రభుత్వం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ధ్వజమెత్తారు. బుధవారం ఆదర్శనగర్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీలకు రాజకీయం, విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు సంవత్సరాలు అవుతున్నా అమలు చేయకుండా బీసీలకు తీరని మోసం, దగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో బిల్లు ఆమోదించి 9 వ షెడ్యూల్ లో చేరిస్తేనే చట్టబద్దత లభిస్తుందని బిల్లు పెట్టిన సమయంలోనే తాము ప్రభుత్వానికి స్పష్టం చేసిన



విషయాన్ని గుర్తు చేశారు. మొదటి నుండి కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల విషయంలో చిత్తశుద్ధితో లేదని విమర్శించారు. బీసీల పట్ల నిజంగా ప్రేమ ఉంటే బిల్లుకు చట్టబద్దత కోసం రాష్ట్రపతిని ఎందుకు కలవలేదని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పై ఎందుకు వత్తిడి తీసుకురాలేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ వంటి అగ్రనేతలు ఎవరు కూడా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. సమాజంలో 50 శాతంకు పైగా ఉన్న బీసీలకు సర్పంచ్ ఎన్నికలలో 17.08 శాతం కేటాయించి అవమానిస్తారా ? అని ప్రశ్నించారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో రేవంత్ రెడ్డి బిసి లను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సర్పంచ్ ఎన్నికలను నిలిపివేయాలని, ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ లతో ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

## మహిళ ఇంటిపై దౌర్జన్యం కేసులో ఏడుగురిపై కేసు నమోదు - ఇచ్చోడా సీఐ బండారి రాజు.

**డిడి 9 వార్త**

ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన బాధితురాలు నస్రీన్ (%ఔ/శీ% ఫిర్దౌస్ ఖాన్, 35 సం., గృహిణి) ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు,

నిందితులైన

1. షాహేదా పర్వీన్
2. ఆమె భర్త సోహెల్
3. పెద్ద కుమారుడు
4. చిన్న కుమారుడు
5. పెద్ద కోడలు
6. చిన్న కోడలు
7. తన కుమార్తె




ఏడుగురు కలిసి అక్రమంగా బాధితురాలి ఇంటి తాళం పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించి ఇంటి వస్తువులను ధ్వంసం చేసి, అసభ్య పదజాలంతో దూషిస్తూ, అశ్రద్ధగా, క్రూరంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించి, పై వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించబడినది. వీరందరిపై ఇచ్చోడా పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఇచ్చోడ మండల ప్రజలకు తెలియజేయదగినది ఏమనగ ఇటువంటి చట్టవ్యతిరేక పనులు చేసినట్లయితే, దౌర్జన్యాలకు పాల్పడినట్లయితే, కఠినమైన క్రిమినల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## బజార్హత్నూర్ మండల కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తల 28 న ముఖ్య సమావేశం.



**బజార్ హత్నూర్, నవంబర్ 26(%ణణ%9వార్త):-** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ ఆదేశాలమేరకుగ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలోఈనెల28వ తేది శుక్రవారం ఉదయం 11:00 గంటలకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోకార్యకర్తలకు, నాయకులకు ముఖ్య సమావేశం ఉంటుందని బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్కె పాండురంగ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మన మండలానికి సంబందించినగ్రామపంచాయితీలలో పోటీ చేసే సర్పంచులు, వార్డ్ మెంబర్ అభ్యర్థులు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని, అట్లనే సమావేశంలోసూచనలు, సలహాలకై ముఖ్య నాయకులు, కార్యకర్తలుతప్పకుండా హాజరు కావల సిందిగా ఆయన కోరారు.

## నేడు బిజెపి పార్టీ మండల కార్యకర్తలు, నాయకుల అత్యవసర సమావేశం.



**బజార్ హత్నూర్, నవంబర్ 26(%ణణ%9వార్త):-** ఎన్నికల సంఘం పంచాయతీ ల ఎన్నికలు జరుపుటకు నోటిఫికేషన్ జారీచేసినమేరకునేడు(గురవారం)బజార్ హత్నూర్లో బిజెపి రాష్ట్ర పార్టీ, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్ ల ఆదేశానుసారంగా బిజెపి పార్టీ అత్యవసర సమావేశంనిర్వహించనున్నట్లు బిజెపి బజార్ హత్నూర్ మండలశాఖఅధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ తెలిపారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో మండలంలోని బిజెపి పార్టీకి సంబంధించిన అన్ని గ్రామాల ఆశావహ సర్పంచుల అభ్యర్థులతో ఈ సమావేశం లో చర్చలు ఉంటాయనిఈ నేపథ్యంలో బజార్హత్నూర్ మండల సర్పంచ్ అభ్యర్థులు ఆయా గ్రామాలకు సంబంధించిన నాయకులు, బిజెపి పార్టీ పదాధికారులందరుఉదయం11:00 గంటలకు సకాలంలోఈసమావేశంకురావాలన్నారు.

## కల్దుర్కిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**బోధన్, నిజామాబాద్ జిల్లా నవంబర్ 26(డీడీ9 వార్త) :** భారత రాజ్యాంగ దినోత్సవన్ని పురాష్కరించుకుని బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్ కురుమ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమలు కాకముందు బహుజనుల నీడ పడితేనే అంటరానితనంగా భావించేవరని, బహుజనులను విద్యకు, రాజకీయానికి దూరం చేసి బానిసలాగా మార్చారాని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి తో భారత రాజ్యాంగం రాయబడి 1950 నవంబర్ 26 న ఆమోదం పొందడం తో బహుజనుల బ్రతుకుల్లో వెలుగులు నిండాయని కొనియాడారు. దళిత, బహుజనుల ఆరాధ్య దైవం అంబేద్కర్ గారని, అయన ఆశయ సాధన కు ప్రతి ఒక్కోరు కంకణ బద్దులు కావాలని అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి పంచాయతీ నుండి పార్లమెంట్ దాకా బహుజనులు రాజ్యాధికారం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ పార్టీ బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి, అసెంబ్లీ అధ్యక్షులు దాడి రమేష్, యువనేత శ్యామ్, బహుజన నేతలు బాగారే బాబు, బాగరే బాబు, ఎన్నోళ్ల అశోక్, ఎన్నోళ్ల గంగారం, బాగరే నగేష్, ఎన్నోళ్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# భూమన వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశాయ్



**తిరుమల, నవంబర్ 26:** టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ( ఫైర్ అయ్యారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి కేసు విచారణకు హాజరైన తరువాత కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బ తిన్నాయన్నారు. కేసు అంశంపై మాట్లాడకుండా కరుణాకర్ రెడ్డి పిట్ట కథలు చెప్పారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగను దాతగా.. దొంగతనాన్ని బహుమతిగా మారుస్తూ పాలకమండలి తీర్మానంపై ఎందుకు సంతకం పెట్టారని ప్రశ్నించారుతీర్మానం ఆమోదించి.. తనకు సంబంధం లేదంటే ఎలా అని నిలదీశారు. నిప్పు.. ఉప్పు అంటున్న భూమన ఎందుకు సంతకం చేశారో భక్తులకు చెప్పాలని డిమాండ్ చేశారు. దొంగతనం చేసిన సీసీ టీవీ ఫుటేజ్‌ను ఎందుకు తొలగించారని అడిగారు. వీఐ శివశంకర్ రెడ్డిపై అనేక ఆరోపణలు వస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ ప్రశ్నలు సంధించారు. పరకామణిలో చోరీ అయిన ప్రతి పైసాని రాబడుతామన్నారు. పరకామణి కేసులోని నిందితులను శిక్షించే వరకు పోరాడుతామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.

# రైతుల సమస్యలు పరిష్కరిస్తాం పవన్ కల్యాణ్ భరోసా



**అంబేద్కర్ కోనసీమ జిల్లా, నవంబరు 26 :** గత జగన్ ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడ్డారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను తమ ప్రభుత్వంలో సరిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. (బుధవారం) అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా రైతన్నలతో సమావేశం అయ్యారు. వారి సమస్యలను విని వాటిని పరిష్కరిస్తాని భరోసా కల్పించారు. అనంతరం పవన్ కల్యాణ్ రైతులనుద్దేశించి మాట్లాడారు.అన్నదాతల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికే తాను ఇక్కడకు వచ్చానని.. ఓట్ల కోసం కాదని స్పష్టం చేశారు. శంకరగుప్తం డ్రైన్‌తో తాగునీటి జలాలు ఉప్పుమయంగా మారాయని వివరించారు. జిల్లాలో డ్రైన్ ఆధునీకరణకు రూ.4వేల కోట్లు అవసరమని తెలిపారు. రైతులు తనను సినిమా తీసి డబ్బులు ఇవ్వమంటున్నారని చెప్పుకొచ్చారు. పైసలు ఎవరి జేబు నుంచి ఇచ్చేవి కావని స్పష్టం చేశారు.వరాలు ఇవ్వడానికి తాను సీఎంను కాదని.. తానూ కూడా సీఎంను అడగాలని తెలిపారు. ప్రభుత్వం ఉచిత పథకాలతో పాటు.. అభివృద్ధి చేయాలని సూచించారు. డిసెంబరు రెండో వారంలో రైతులతో మరోసారి సమావేశం నిర్వహిస్తానని పేర్కొన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో డ్రైన్ల ఆధునీకరణకు రూ.4 వేల కోట్లు అవసరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# అందరూ ఒకేసారి ఒకే రకం పంట వేయవద్దు



**అనంతపురం:** రైతులంతా ఒకేసారి ఒకే రకం పంట సాగుచేస్తే గిట్టుబాటు ధరలేక నష్టాలు వస్తున్నాయని, ఈ పద్ధతిని విడనాడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత(సూచించారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతన్నా-మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మామిళ్లపల్లిలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. రైతన్నల ఇళ్ల వద్దకే వెళ్లి 'అన్నదాత సుఖీభవ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా' అని ఆరాతీశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన కరపత్రాన్ని అందజేశారు. అనంతరం వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో కలిసి రైతులతో సమావేశమై పంటల సాగుపై చర్చించారు. రైతులంతా ఒకేరకం పంట, ఒకే సీజన్‌లో సాగుచేయడం ద్వారా దిగుబడులు అధికమై ధరలు తగ్గి నష్టపోతారన్నారు. వేర్వేరు పంటలు పెట్టుకోవాలన్నారు. ఎప్పుడు, ఏ పంటలు సాగుచేయాలి, తెగుళ్ల నివారణకు ఎటువంటి మందులు పిచికారీ చేయాలన్న అంశాలపై రైతులకు అధికారులు సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ కిష్టయ్య, ఏఓ మాధురి, డీసీఎంఎస్, మార్కెట్‌యార్డ్ చైర్మన్లు నెట్టెం వెంకటేష్, బోయపాటి సుధాకర్ చౌదరి, కన్వీనర్ పోతుల య్య, మాజీ నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలకు అర్థమయ్యేలా పుస్తక రూపంలో బాలల భారత రాజ్యాంగం



**అమరావతి, నవంబర్ 26:** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాక్ అసెంబ్లీ డ్రిల్ అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యార్థులతో మాక్ అసెంబ్లీని మెయిన్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేయాలని అకున్నామని తెలిపారు. అయితే రూల్స్ పర్మిట్ చేయవని స్పీకర్ చెప్పడంతో పాటు అసెంబ్లీ ప్రాంగణంలోనే ఈ కార్యక్రమం నిర్వహిద్దామని అన్నట్లు చెప్పారు. ఈ మాక్ అసెంబ్లీ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. భారత రాజ్యాంగాన్ని అడాప్ట్ చేసుకున్న రోజు ఈ రోజు అని.. అందుకే పిల్లలకు అర్థం అయ్యే రీతిలో బాలల భారత రాజ్యాంగాన్ని పుస్తక రూపంలో తెచ్చామని అన్నారు. రాజ్యాంగం భారత దేశపు ఆత్మ అని.. అందుకే మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రు, సర్దార్ వల్లభాయ్ పటేల్, మౌలానా అబుల్ కలామ్ అజాద్ వంటి వారి గురించి ఈ పుస్తకంలో ఉంచామని వెల్లడించారు.పిల్లల సక్సెస్‌లో తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందన్నారు. నైతిక విలువలపై చాగంటి కోటేశ్వరరావు చెప్పినది ఎంతో మంచి మాటన్నారు. చేసిన పనిని ధైర్యంగా తల్లికి చెప్పగలిగితే అందరూ మంచి పౌరులుగా మారుతారని చాగంటి అన్నారని.. ఇదే విషయం ముఖ్యమంత్రికి కూడా తాను చెప్పినట్లు తెలిపారు. చాగంటి కోటేశ్వరరావుకు క్యాబినెట్ ర్యాంకు ఇచ్చి సలహాదారుగా నియమిస్తే.. ఒక్క రూపాయి కూడా వద్దని ప్రభుత్వ బాధ్యతను తన డబ్బులతోనే నిర్వహిస్తామని ఆయన చెప్పారని తెలిపారు. పిల్లల కోసమే ప్రతి ఒక్కరం కష్టపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్నామని చాలా వరకూ సాధించామన్నారు. పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అనుసంధానం కావాలని పిలుపునిచ్చారు. 'క్రమశిక్షణ పట్టుదల నాలో ఉందంటే నా తల్లి భువనేశ్వరినే కారణం.. మిమ్మల్ని మీ తల్లి దండించిందో లేదో తెలియదు. నేను తప్పు చేస్తే నా తల్లి దండించింది... చిన్న తప్పు మాట్లాడితే వెంటనే మెసేజ్ చేస్తుంది' అని తెలిపారు. గాజులు తొడుక్కున్నావా, అమ్మాయిలా ఏడుస్తావా అంటూ మహిళలను కించపరిచే మాటలు ఎవ్వరూ వాడొద్దన్నారు. పుస్తకాల్లో ఉంటే చాలదని.. అమలులో ఉండాలని మంత్రి అన్నారు.45 వేల ప్రభుత్వ పాఠశాలల్లో ఈ లైవ్‌ను విద్యార్థులు చూస్తున్నారని తెలిపారు. చర్చ వాస్తవాలతో జరగాలని... గొడవలతో కాదన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించినప్పుడు రాజ్యాంగం కాపీని చేతపట్టి పాదయాత్ర చేసినట్లు తెలిపారు. తన హక్కుల గురించి పోలీసులను అడిగితే తెలియదంటూ సమాధానం చెప్పారని.. ఎస్పీని అడగమన్నారని గుర్తుచేశారు. చిన్నతనం నుంచి రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయాలని ఆనాడే నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా రాష్ట్రాన్ని, దేశాన్ని గర్వపడేలా చేయాలని విద్యార్థులకు మంత్రి లోకేష్ సూచించారు.

# సుప్రీంకోర్టులో లిక్కర్ కేసు నిందితులకు ఊరట



**ఢిల్లీ, నవంబరు 26:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ కేసు నిందితులకు సుప్రీంకోర్టు లో ఊరట లభించింది. ఈ కేసులో సుప్రీంకోర్టును నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప ఆశ్రయించారు. న్యాయస్థానంలో నిందితులు వేసిన పిటిషన్‌పై (బుధవారం) విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి.ఈ క్రమంలో సరెండర్ నుంచి నిందితులకు మినహాయింపు ఇచ్చింది న్యాయస్థానం. 10 రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని సిట్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రిజైండర్ దాఖలు చేసేందుకు ఐదు రోజుల సమయం కోరారు నిందితుల తరపు న్యాయవాదులు. డిసెంబరు 15వ తేదీకి కేసు విచారణ వాయిదా వేసింది. ఇటీవల లిక్కర్ కేసులో ఏపీ హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును లిక్కర్ కేసు నిందితులు ఆశ్రయించిన విషయం తెలిసిందే.

# రైతుల అకౌంట్‌లలోకి మరో రూ.6వేలు




**అమరావతి, నవంబర్ 26:** ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతులకు తీపిక బురు చెప్పారు. అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు ఇటీ వల విడుదల చేయగా.. తాజాగా మూడో విడత నిధుల విడుద లపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత లబ్ధిని ఫిబ్రవరిలో అందిస్తామని తెలిపారు. ఈ నెల 21న రెండో విడత కింద రూ.7వేలు చొప్పున విడుదల చేసిన సంగతి తెలిసిందే. మూడో విడతలో రూ.6వేలు రైతుల బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేయనున్నారు. ఏపీ ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలు జమ చేస్తోంది.. అందులో రూ.6వేలు కేంద్రం ఇస్తుండగా.. ఏపీ ప్రభుత్వం మరో 14 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు ఇస్తోంది. మరోవైపు పత్తి కొనుగోళ్లకు సంబంధించి సీసీఐ కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందుల్ని రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు. మంత్రి పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్నిసందర్శించి రైతులతో మాట్లాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే పత్తి రైతుల సమస్యలపై కేంద్రానికి లేఖ రాశారని గుర్తు చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. పత్తి తేమ శాతం 18 ఉన్నా కొనుగోలు చేయాలని కేంద్రాన్ని కోరారని మంత్రి వివరించారు. డిసెంబర్ 1 నుంచి పూర్తిస్థాయిలో పత్తి కొనుగోళ్లు జరిగేలా చూస్తామని.. కొనుగోలు కేంద్రాలను పెంచాలని కేంద్రాన్ని కోరగా సానుకూల స్పందన వచ్చిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర దక్కాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని.. పత్తికి సరైన ధర రావాలంటే, నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా తేమ శాతం ఉండాల్సిన ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన పత్తిని శుభ్రం చేసి, దూదిని వేరుచేసే జిన్నింగ్ యంత్రాల పనితీరును, ప్రక్రియను వివరంగా తెలుసుకున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియలో ఎక్కడా రైతులకు నష్టం కలగకుండా పారదర్శకత పాటించాలని సూచించారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర తప్పనిసరిగా అందేలా ప్రభుత్వం తరపున పూర్తి భరోసా కల్పిస్తున్నామన్నారు. పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వెంటనే అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవచ్చున్నారు. తుఫాను హెచ్చరి కలతో. రైతులు ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారుతుం దని.. రానున్న 48 గంటల్లో తుఫాను తీవ్రత పెరిగే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని.. ముఖ్యంగా వరి కోతలు కోసిన రైతులు వెంటనే తమ పంటను/ ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించా లన్నారు. రైతులు ధాన్యం కాపాడుకునేందుకు వీలుగా, ప్రభుత్వం తరపున ఉచితంగా పట్టలు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా యంత్రాంగం ద్వారా వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు జాగ్రత్తలు చెబుతారని. దయచేసి వారి సూచనలను తప్పక పాటించా లన్నారు. సముద్రం అలజడిగా మారుతున్నందున, మత్స్యకార ులు వేటకు వెళ్లొద్దని సూచించారు. వేటకు వెళ్లిన వారు తక్షణమే వెనక్కు రావాలలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు, రైతాంగానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు మంత్రి అచ్చెన్నాయుడు.

# టీటీడీకి రూ.9 కోట్లు విరాళం దాతను అభినందించిన చైర్మన్



**తిరుమల:** అమెరికాకు చెందిన (ప్రవాస భారతీయుడు) మంతెన రామలింగరాజు , కుమార్తె మంతెన నేత్ర, అల్లుడు వంశీ గాదిరాజుల పేరు మీదుగా రూ.9 కోట్లు విరాళంగా అందించారు. తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయాల ఆధునీకరణకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో మీడియా సమావేశం నిర్వహించి దాతను అభినందించారు. మంతెన రామలింగరాజు 2012 లో కూడా టీటీడీకి రూ.16.06 కోట్లు విరాళంగా ఇచ్చారని చెప్పారు. తిరుమలలో భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనలో తన వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన రామలింగరాజుకు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో టీటీడీకి మరిన్ని విరాళాలు అందిస్తారని అశిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విజయ నగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల జైలుకెళ్లడం ఖాయం బుద్దా వెంకన్న మాస్ వార్నింగ్



**విజయవాడ, నవంబరు 26 :** వైసీపీ కీలక నేత సజ్జల రామ కృష్ణారెడ్డి పై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బుద్దా వెంకన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సజ్జల మళ్లీ నోటి దూల మొదలెట్టారని.. వైసీపీలో ఆయన శకుని, శూర్పణక లాంటి వారని సెటైర్లు గుప్పించారు. సజ్జల గురించి విజయసాయి రెడ్డి ఎప్పుడో చెప్పారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు చంద్రబాబుపై కేసులు ఉన్నట్లు సజ్జల చెప్పడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు బుద్దా వెంకన్న.వైఎస్సార్ సీఎంగా ఉండగా అనేక విచారణలు చేసినా చంద్రబాబుపై ఎలాంటి తప్పులను చూపలేకపోయారని గుర్తుచేశారు. పిల్ల కాకి అయిన జగన్ మోహన్‌రెడ్డికు ఉండేల్ దెబ్బ ఏం తెలుసు అని ఎద్దేవా చేశారు. చంద్రబాబుపై అన్యాయంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కేసులు పెట్టారని మండిపడ్డారు. ఆ సమయంలో ప్రజలే చంద్రబాబుకు అండగా నిలిచారని చెప్పుకొచ్చారు. 151 నుంచి 11సీట్లతో ప్రజలు వైసీపీని ఓడించి బుద్ధి చెప్పారని విమర్శలు చేశారు. (బుధవారం) విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు బుద్దా వెంకన్న.'రైతుల మీద మొసలికన్నీరు కారుస్తున్న సజ్జల గత ఐదేళ్లల్లో ఏం చేశారు. గంజాయిని సాగు చేయించి కోట్లు దండుకున్నారు. జగన్ అండ్ కో పాల్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్దంగా ఉన్నారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి రావడం కలనే. వైసీపీ నాశనం అవడానికి సజ్జల మూల కారణమని మీ నాయకులే చెబుతున్నారు. మద్యం ద్వారా పేదల ప్రాణాలు బలి చేశారు. కోట్ల రూపాయలు దోచుకున్నారు కాబట్టే కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. త్వరలోనే నీ పాత్ర బయటకు వస్తుంది.. నువ్వు జైలుకు వెళ్తావు. ర్యాలీలు, విదేశాలకు వెళ్లే జగన్.. కోర్టుకు వెళ్లమంటే అనారోగ్యం అంటారు. మొన్న కోర్టు మొట్టికాయలు వేస్తే హాజరయ్యారు. విజయసాయి రెడ్డి మీపై చేసిన విమర్శలకు సమాధానం చెప్పే దమ్ము ఉందా. నువ్వు అధికారంలోకి వస్తే చంద్రబాబు సంగతి చూస్తావా. ఏంటి నువ్వు చూసేది... నువ్వు చేసిన ఘోరాలు బయటకు వస్తున్నాయి' అని బుద్దా వెంకన్న హెచ్చరించారు.

# కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి తీపికబురు




**అమరావతి:** రాష్ట్రంలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపికకు 2024లో మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. దాదాపు మూడున్నర నెలల కిందట ఫలితాలు విడుదల అయ్యాయి. అయినా ఇప్పటివరకు ఎంపికైన అభ్యర్థులకు ట్రైనింగ్ ప్రారంభించలేదు. అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి తీపిక బురు అందించింది. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ట్రైనింగ్ ప్రారంభించటానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపింది. డిసెంబరు రెండో వారం నుంచి శిక్షణ ప్రారంభి స్తామని.. ఈ మేరకు సమాచారాన్ని అభ్యర్థులకు తెలియజే స్తామని ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ డీఐజీ సత్య ఏసుబాబు వెల్లడించారు. దీంతో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో మొత్తం 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి 2022 నవంబరులో.. అప్పటి వైసీపీ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అనంతరం ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. ఆ తర్వాత న్యాయపరమైన చిక్కుల కారణంగా మెయిన్స్ పరీక్ష జరగలేదు. దీంతో కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియ నిలిచిపోయింది. అయితే 2024లో ప్రభుత్వం మారాక.. నోటిఫికేషన్‌పై న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించింది. అనంతరం మెయిన్స్ పరీక్షలు నిర్వహించి.. మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసింది. తర్వాత కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితా ఇచ్చింది.ఈ జాబితా విడుదలై మూడున్నర నెలలు దాటుపోతోంది. అయినా ఎంపికైన వారికి ట్రైనింగ్ ప్రారంభం కాలేదు. అయితే అభ్యర్థులందరికీ సెప్టెంబరులో ట్రైనింగ్ ప్రారంభిస్తామని.. 9 నెలల్లో పూర్తి చేసి పోస్టింగులు ఇస్తామని ఆగస్టు ఒకటో తేదీన ఫలితాల విడుదల సందర్భంగా హోంమంత్రి అనిత ప్రకటన చేశారు. కానీ నవంబరు ముగుస్తున్నా ఆ ప్రకటన అమలుకు నోచుకోలేదు. ఎప్పుడు ట్రైనింగ్ స్టార్ట్ చేస్తారో, ఎప్పుడు ఉద్యోగాల్లో జాయిన్ అవుతామో తెలియక.. చాలా మంది అభ్యర్థులు చిన్నా చితకా పనులు చూసుకున్నారని తెలుస్తోంది.

# నాన్న ఇచ్చిన హామీని ఇప్పుడు నెరవేర్చాను



**చెన్నై:** కోయంబత్తూరులో సెమ్మొళి పూంగాను నిర్మిస్తానంటూ తన తండ్రి, డీఎంకే అధ్యక్షుడు కరుణానిధి 15 ఏళ్ల క్రితం ఇచ్చిన హామీని ఎట్టకేలకు తాను నెరవేర్చానని ముఖ్యమంత్రి స్టాలిన్( పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన ఓ సందేశం విడుదల చేశారు. 2010లో కోవైలో జరిగిన ప్రపంచ తమిళ ప్రాచీన భాషా మహానాడులో సెమ్మొళి పూంగాను ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి ప్రకటించారని గుర్తు చేశారు.ఆ మేరకు 2021లో డీఎంకే ప్రభుత్వం అధికారంలో రాగానే సెమ్మొళి పూంగా పనులు ప్రారంభించనున్నట్లు ప్రకటించి, 2023లో శంకుస్థాపన చేశానని, మంగళవారం మధ్యాహ్నం ఆ ఉద్యానవనాన్ని ప్రారంభించడం తనకెంతో సంతోషా న్ని కలిగిస్తోందన్నారు. కోయంత్తూరులో గాంధీపురం సెంట్రల్ జైలు ప్రాంగణంలో 165 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో నిర్మించనున్న ఉద్యానవన ప్రాజెక్టులో తొలివిడతగా 45 ఎకరాల్లో రూ.208.50 కోట్లతో అన్ని హంగులతో నిర్మించిన 'సెమ్మొళి పూంగాను' ఆయన మంగళవారం ప్రారంభించారు. ఆ తర్వాత బ్యాటరీ కారులో తన మంత్రివర్గ సహచరులు, అధికారులతో కలిసి పూంగా అంతటా పర్యటించారు.ఆ తర్వాత శెట్టిపాళయం నగర పంచాయతీ ఓరాట్టుకుప్పయ్ గ్రామంలో జీడీ నాయుడు ట్రస్టు అందించిన రూ.5.67 కోట్ల వ్యయంతో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన 86 ఇళ్ళను కూడా ప్రారంభించి, లబ్దిదారులకు ఇంటి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేఎన్ నెహ్రూ, ఎంపీ సామినా?థన్, టీఆర్బీ రాజా, ఎన్.కయల్‌విళి సెల్వరాజ్, ఎంపీలు గణపతి రాజ్‌కుమార్, ఈశ్వరసామి, శాసనసభ్యులు వి.సెంథిల్‌బాలాజీ, నగరపాలక నిర్వహణ నీటి సరఫరా శాఖ ముఖ్య కార్యదర్శి డి.కార్తికేయన్, నగరపాలక నిర్వహణా సంచాలకులు పి.మ?ధుసూదన్ రెడ్డి, కోయంబత్తూరు జిల్లా కలెక్టర్ పవన్‌కుమార్ కె.గిరియప్పన్వర్, కోయంబత్తూరు కార్పొరేషన్ మేయర్ కె.రంగనాయకి రామచంద్రన్, కమిషనర్ ఎం.శివగురు ప్రభాకరన్, డిప్యూటీ మేయర్ ఆర్ వెట్రిసెల్వన్ తదితరులు పాల్గొన్నారు.పార్కులో ప్రత్యేకతలు..సీఎం స్టాలిన్ ప్రారంభించిన సెమ్మొళి పూంగాను 23 రకాల ఉద్యానవనాల సముదాయంగా నిర్మించారు. హెర్బల్ గార్డెన్, పొప్పొడి తోట, వాటర్ గార్డెన్, లిల్లీ గార్డెన్, ఫ్లవర్ గార్డెన్, వెదురుతోట, గులాబీల తోట, పచ్చదనం పరచకున్న చిట్టడవులు, సంగ సాహిత్యంలో ప్రస్తావించిన వృక్షాలు, పూల మొక్కలున్నాయి. రెండు వేల రకాలకు పైగా గులాబీ మొక్కలు కూడా ఈ ఉద్యానవనంలో పెంచారు. 500 మంది కూర్చునేలా ఓపెన్ ఎయిర్ హాల్, పార్కు సిబ్బందికి గదులు, రెస్టారెంట్, రిటైల్ అవుట్ లెట్, కృత్రిమ జలపాతం కూడా ఉన్నాయి. ఈ ఉద్యా నవనం గ్రౌండ్‌ఫ్లోర్‌లో 453 కార్లు నిలిచేందుకు పార్కింగ్ ఏరి యా, 10 బస్సులు, 1000 ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేయ డానికి అనువైన స్థలం ఉన్నాయి. అంతే కాకుండా ఈ పార్కులో జర్మన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రెండు కిలోమీటర్ల పొడవైన వర్షపునీటి సంరక్షణ డ్రైనేజీ వ్యవస్థ కూడా ఉంది.

# అయ్యబాబోయ్ పీఎంవో అధికారి అమిత్ షా దత్తపుత్రుడు



**న్యూ ఢిల్లీ :**తాను ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేసే ఉన్నతాధి కారినని, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దత్తపుత్రుడిని అని చెప్పుకుంటూ ఒక వైద్యుడిని ఏకంగా రూ.2.7 కోట్లకు మోసం చేసిన హై-ప్రొఫైల్ కేటుగాడిని విజయనగర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని విజయనగర్ నివాసి అయిన సుజయ్ అలియాస్ సుజయేం ద్రగా గుర్తించారు. పోలీసుల నివేదికల ప్రకారం.. నిందితుడు సుజయ్ జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఒక వైద్యుడిని సంప్రదించి, ఉన్నత వర్గాల్లో తనకు ఉన్న పలుకుబడిని ప్రదర్శించాడు. వైద్యుడి నమ్మకాన్ని సంపాదించడం కోసం అతను ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌తో వేదిక పంచుకున్న ఫొటోలను చూపించాడు.దేవనహళ్లి సమీపంలో అత్యాధునిక విల్లా తరహా ఆయుర్వేద ఆసుపత్రి ప్రారంభించడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులను తాను సులభంగా మంజూరు చేయిస్తానని సుజయేంద్ర హామీ ఇచ్చాడు. ఈ హామీని నమ్మిన వైద్యుడి నుండి ఆసుపత్రి అనుమతులు, ఇతర సాకుల పేరుతో విడతల వారీగా సుజయేంద్ర మొత్తం రూ.2.7 కోట్లు వసూలు చేశాడు. మోసపోయిన వైద్యుడు ఫిర్యాదు చేయడంతో, విజయనగర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించి సుజయేంద్రను అరెస్టు చేశారు. విచారణలో అతని పాత నేర చరిత్ర బయటపడింది.మోసాలకు పాల్పడేందుకు సుజయేంద్ర ఒక ఐఏఎస్ అధికారి బంధువుతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నాడు. అంతేకాక పలు మఠాల సాధువులు, కర్ణాటక ప్రభుత్వంలోని సీనియర్ నాయకులతో వేదికను పంచుకున్న ఫోటోలను చూపించి తాను పెద్ద వీఐపీని అని చెప్పుకునేవాడు. గతంలోనూ అతడు పలు నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటికే రెండుసార్లు జైలు శిక్ష అను భవించినట్లు విచారణలో తేలింది. అతనిపై ఇప్పటికే 4 చెక్ బౌన్స్ కేసులు ఉన్నాయి. ఇన్ని మోసం కేసులు ఉన్నప్పటికీ అతను ఉప ముఖ్య మంత్రితో ఒక వేదికను పంచుకోవడం ఎలా సాధ్యమైందనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అతను ఇంకా ఎవరినీ మోసం చేశాడు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యాంగంపై దాడి జరగనివ్వను దానిని రక్షించడమే నా కర్తవ్యం



**న్యూ ఢిల్లీ :**రాజ్యాంగం పేదలకు రక్షణ కవచమని, దానిని రక్షించడమే తన కర్తవ్యమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. రాజ్యాంగంపై ఎటువంటి దాడిని అనుమతి ంచబోమని ప్రజలు ప్రతిజ్ఞ చేయాలని కోరారు. రాజ్యాంగంపై ఏదైనా దాడి జరిగితే ముందు నిలబడే వ్యక్తిని తానేనని అన్నారు. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంత వరకు ప్రతి భారతీయుడి హక్కులు సురక్షితంగా ఉంటాయని అభిప్రాయ పడ్డారు. నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ మేరకు ఎక్స్‌లో రాహుల్ పోస్ట్ చేశారు."భారత రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు. అది దేశంలోని ప్రతి పౌరుడు చేసిన పవిత్ర వాగ్దానం. ఏ మతమైనా, ఏ కులమైనా, ఏ ప్రాంతం వారైనా, ఏ భాష మాట్లాడినా, పేదలైనా, ధనికులైనా రాజ్యాంగం ద్వారా సమానత్వం, గౌరవం, న్యాయం పొందుతారు. రాజ్యాంగం పేదలు, అణగారిన వర్గాలకు చెందిన ప్రతి పౌరుడి గొంతుకకు రక్షణ కవచం. రాజ్యాంగం సురక్షితంగా ఉన్నంత కాలం ప్రతి భారతీయుడి హక్కులు సురక్షితంగా ఉంటాయి. రాజ్యాంగంపై ఎటువంటి దాడిని అనుమతించబోమని ప్రతిజ్ఞ చేద్దాం. రాజ్యాంగాన్ని రక్షించడం నా బాధ్యత" అని రాహుల్ గాంధీ తెలిపారు.దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఖర్గేన్యా యం, సమానత్వం, స్వేచ్ఛ, పరస్పర సోదరభావం, లౌకికవాదం, సోషలిజం వంటి రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలను రక్షించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రేమ, సోదరభావం, సామరస్యం కోసం ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్వేచ్ఛను కాపాడు తానని అన్నారు. అలాగే దేశ ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్‌లో సుదీర్ఘమైన పోస్ట్ చేశారు."రాజ్యాంగ పరిషత్?లోని గొప్ప నాయకులందరి అమూల్యమైన సహకారాన్ని మేము గుర్తుచేసుకుంటున్నాం. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాశ్ చంద్రబోస్, మౌలానా ఆజాద్, బాబూ రాజేంద్ర ప్రసాద్, సరోజిని నాయుడు, బాబాసాహెబ్ అంబేడ్కర్ వంటి జాతీయ నాయకులు నవ భారత్?ను నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. నేడు మనకు అత్యంత అవసరమైనది రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలైన న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, పరస్పర సోదరభావం, లౌకికవాదం, సోషలిజంను రక్షించడం" అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్?పై కాంగ్రెస్ ఫైర్‌మరోవైపు, రాజ్యాంగ రాజ్యా ంగ దినోత్సవం నాడు ఆర్ఎస్ఎస్, బీజేపీపై కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ మండిపడ్డారు. రాజ్యాంగంపై దాడి చేసి దాన్ని అణగదొక్కడమే ఆర్ఎస్ఎస్ పాత్రని ఆరోపించారు. రాజ్యాంగం రూపకల్పనలో ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి పాత్ర లేదని అన్నారు. ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్ షా రాజ్యాంగ సూత్రాలను తారుమారు చేస్తున్నారని విమర్శించారు.దేశానికి రాజ్యాంగం వెన్నుముక : బంగాల్ సీఎం మమతా బెనర్జీప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నప్పుడు రాజ్యాంగం అందించే మార్గదర్శకత్వాన్ని కాపాడుకోవాలని టీఎంసీ అధినేత్రి, బంగాల్ సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. భారతదేశ సంస్కృతులు, భాషలు, సమా జాల వైవిధ్యాన్ని అద్భుతంగా కలిపి ఉంచే రాజ్యాంగం దేశానికి వెన్నెముకగా అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్ పోస్టులో రాజ్యాంగం గురించి మమత రాసుకొచ్చారు."దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదకర స్థితిలో ఉంది. సమాఖ్యవాదం అణచివేతకు గురవుతోంది. అందుకే ప్రజలు రాజ్యాంగం అందించే విలువైన మార్గదర్శకత్వాన్ని కాపాడుకోవాలి. రాజ్యాంగ దినోత్సవం నాడు దేశ రాజ్యాంగ రూపకల్పనలో భాగమైనవారికి, ముఖ్యమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కు నివాళులర్పిస్తున్నాను. రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన బంగాల్ చెందిన సభ్యులకు నివాళులు. మన రాజ్యాంగం దేశానికి వెన్నెముక అని నేను నమ్ముతున్నాను. రాజ్యాంగం మన సంస్కృతులు, భాషలు, సమాజ వైవిధ్యాన్ని అద్భుతంగా కలుపుతుంది" అని మమత తెలిపారు.

# క్లైమాక్స్‌కు సీఎం ఫైట్ దానికి ముందే తేల్చేయనున్న హైకమాండ్




**కర్ణాటక:**కన్నడ నాట అధికార పార్టీలో రాజకీయం రసత్తరంగా సాగుతోంది. సీఎం పదవి కోసం నువ్వా నేనా అన్న చందంగా సిద్ధరామయ్య డీకే శివకుమార్ మధ్య ఫైట్ నడుస్తోంది. తాను ఎలాంటి పదవి కోసం ఆరాటపడడంలేదని డీకే పైకి చెబుతున్న.. లోపల కథ వేరేలా నడిపిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య నెలకొన్న వివాదంపై కాంగ్రెస్ హైకమాండ్ త్వరలో కీలక నిర్ణయం తీసుకోనుంది. డిసెంబర్ 1న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకు ముందే ఈ అంతర్గత సమస్యకు తెరదించాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది.పార్టీ సీనియర్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఇవాళ లేదా రేపు చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ చర్చల తర్వాత ప్రస్తుత వివాదానికి పరిష్కారం దొరికే అవకాశం ఉంది. నవంబర్ 28 లేదా 29న సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ లను ఢిల్లీకి పిలిపించి.. సమస్యకు ముగింపు పలికే అవకాశం ఉంది. మరోవైపు కర్ణాటకలో సీఎం పదవికి సంబంధించి ఇరువైపులా ఉన్న నాయకులు ఇటీవల చేస్తున్న బహిరంగ ప్రకటనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల్లోకి చెడు సంకేతాలు వెళ్లకుండా చూడాలని హైకమాండ్ భావిస్తోంది.ఇరువర్గాల డిమాండ్‌లుకనీసం మార్చి వరకు యథాతథ స్థితి కొనసాగించాలని, అలాగే త్వరలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సిద్ధరామయ్య మద్దతుదారులు కోరుతున్నారు. 2023లో ప్రభుత్వ ఏర్పాటు సమయంలో అనధికా రికంగా అంగీకరించినట్లుగా, సీఎం పదవిని డీకేకు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఖర్గే, రాహుల్, సోనియా గాంధీ ఈ అంశంపై తుదినిర్ణయం తీసుకోనున్నారు. ఈ క్రమంలో ఎవరికి వారే తమకే మద్దతు ఇస్తారని గంపెడు ఆశలు పెట్టుకున్నారు.

# 41 మంది మావోయిస్టుల లొంగుబాటు




**బిజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల లొంగుబాట్లు కొనసా గుతున్నాయి. బిజాపూర్ జిల్లా పోలీసుల సమక్షంలో 41 మంది మావోయిస్టులు బుధవారంనాడు లొంగిపోయారు. వీరిలో 12 మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో 32 మంది మావోయిస్టులపై రూ.1.19 కోట్ల రివార్డు సైతం ఉంది.ప్రభుత్వ పునరావాస విధానం నచ్చడం వల్లే మావోయిస్టులు లొంగిపోయినట్టు బిజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులలో పీఎల్‌జీఏ బెటాలియన్ నెంబర్-1కు చెందిన నలుగురు, ఏరియా కమిటీకి చెందిన ముగ్గురు, 11 మంది ప్లాటూన్ అండ్ ఏరియా కమిటీ సభ్యులు, ఇద్దరు పీఎల్‌జీఏ సభ్యులు, నలుగురు ప్లాటూన్ కమాండర్లు, ఒక డిప్యూటీ కమాండర్, ఆరుగురు ప్లాటూన్ మెంబర్లు, తక్కిన వారు నిషేధిత సీపీఐ (మావోయిస్టు)కు చెందిన వారున్నారు. 41 మందిలో 39 మంది మావోయిస్ట్ సౌత్ సబ్-జోనల్ బ్యూరోకి చెందిన వారు. వీరికి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ, తెలంగాణ స్టేట్ కమిటీ, నిషేధిత ధమ్రతి-గరియాబంద్-నువాపడ డివిజన్లతో సంబంధాలున్నట్టు అధికారులు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వ పునరావాస పథకం కింద తక్షణ సాయంగా రూ.50,000 అందించారు.హింసను వీడిన 790 మంది మావోయిస్టులుకాగా, రాష్ట్ర ప్రభుత్వ పునరావాస పథకం ప్రోత్సాహకరంగా ఉండటంతో మావోయిస్టులు హింసను వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని, తక్కిన మావోయిస్టులు కూడా హింసామార్గాన్ని విడనాడాలని ఎస్పీ జితేంద్ర యాదవ్ విజ్ఞప్తి చేశారు. తాజా లొంగుబాట్లతో జిల్లాలో 2024 జనవరి నుంచి 790 మంది మావోయిస్టులు లొంగిపోయిన్టటు చెప్పారు. ఇదే సమయంలో జిల్లాలో 202 మంంది నక్సలైట్లు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారని, 1,031 మందిని అరెస్టు చేశామని తెలిపారు. గత 23 నెలల్లో మావోయిస్టు అగ్రనేతలతో సహా 2,200 మంది క్యాడర్ ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయినట్టు వివరించారు.

# ట్రంప్ మంచి మనస్సు రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష



**అమెరికా :** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు టర్కీ కోళ్లకు క్షమాభిక్ష పెట్టారు. టర్కీకి చెందిన ఆ రెండు కోళ్లకు క్షమాభిక్ష పెడుతున్నట్లు పేర్కొన్నారు. అధికారం నుంచి దిగిపోయే అమెరికా అధ్యక్షులకు టర్కీ నుంచి కోళ్లను బహుమతిగా పంపుతారు. నూతన అధ్యక్షుడు వాటిని కోసుకొని తినడమో, లేదా క్షమించి వదిలేయడమో చేస్తారు. ఇది గత కొన్నేళ్లుగా వైట్ హౌస్‌లో ఆనవాయితీగా వస్తున్న పద్ధతి. ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైట్ హౌస్ (సంప్రదాయాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు.మంగళవారం వైట్ హౌస్‌లో 'థ్యాంక్స్ గివింగ్ డే' అనే మీట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డొనాల్డ్ ట్రంప్ , మెలానియా దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు 'ది నేషనల్ థ్యాంక్స్ గివింగ్ టర్కీ' వేడుక జరిగింది. శ్వేతసౌధంలోని రోజ్‌గార్డెన్‌లో జరిగిన ఆ కార్యక్రమంలో ట్రంప్ తనదైన శైలికి భిన్నంగా సిరీయస్ గా గడిపారు. ఈ ప్రొగ్రామ్ కు వాడిల్), గోబుల్అనే రెండు టర్కీ కోళ్లు ప్రత్యేక అతిథులుగా రావాల్సి ఉంది. అయితే వాడిల్ మాత్రమే ఈ కార్యమక్రమంలో ప్రత్యక్షమైంది. అయినప్పటికీ ఈ రెండు కోళ్లకు ట్రంప్ క్షమభిక్ష ప్రసాదించారు. వాడిల్ కోడిని బాక్స్ నుంచి బయటకు స్వేచ్ఛగా వదిలేశారు. వాడిల్ తో ట్రంప్ దంపతులు కాసేపు సరదాగా గడిపారు.

# కర్ణాటక సంక్షోభాన్ని నేను సోనియా రాహుల్ గాంధీ పరిష్కరిస్తాం



**కర్ణాటక:** 'ముఖ్యమంత్రి మార్పు' అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్? మధ్య ఉన్న టగ్-ఆఫ్-వార్ త్వరలోనే పరిష్కారమవుతుందని చెప్పారు. 'సోనియా, రాహుల్ గాంధీ, తాను కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తాం' అని ఖర్గే స్పష్టం చేశారు. కాగా, రానున్న 48 గంటల్లో రాహుల్-ఖర్గేల సమావేశం జరగనుందని, ఆ తర్వాత, బహుశా శుక్రవారం సిద్ధరామయ్య, డీకేఎస్?లను ఢిల్లీకి పిలిపించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.రంగంలోకి రాహుల్ గాంధీకర్ణాటక ముఖ్యమంత్రి సీటు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ల మధ్య కొన్నాళ్లుగా టగ్-ఆఫ్-వార్ కొనసాగుతోంది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ, ఈ సమస్యను పరిష్కరించేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. 'వేచి ఉండండి. నేను మీకు కాల్ చేస్తా' డీకే శివకుమార్?కు ఓ మెసేజ్ పెట్టారు. దీనితో కర్ణాటక రాజకీయాలు మరింత రసవత్తరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే డీకే శివకుమార్? మరోసారి ఢిల్లీకి వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీని కలిసేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది.ముఖ్యమంత్రి సీటు విషయంగా, డీకే శివకుమార్ మంగళవారం అర్ధరాత్రి పీడబ్ల్యూడీ మంత్రి సతీష్ జార్కిహొళితో సమావేశం అయినట్లు సమాచారం. రహస్య ప్రాంతంలో వీరి భేటీ జరిగినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. ఇరువురి మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఇది జరిగినట్లు తెలుస్తోంది. నాయకత్వ మార్పుపై ఊహాగానాలు వెలువడుతున్న వేళ, వీరిద్దరి రహస్య సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

# యూనివర్సిటీలో కామెర్లు వ్యాప్తి విద్యార్థులఆందోళన వాహనాలకు నిప్పు



**భోపాల్:** యూనివర్సిటీలో కామెర్లు వ్యాపించాయి. నాణ్యత లేని ఆహారం, కలుషిత నీటి కారణంగా క్యాంపస్‌లోని విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారు. యాజమాన్యం స్పందించకపో వడంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. విధ్వంసానికి పాల్పడ్డారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు. మధ్యప్రదేశ్ సెహోర్‌లోని వీఐటీ యూని వర్సిటీలో ఈ సంఘటన జరిగింది. నాణ్యత లేని ఆహారం, కలుషిత నీరు కారణంగా క్యాంపస్‌లో కామెర్లు వ్యాపిం చినట్లు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం పాలైన కొందరు మరణించినట్లు ఆరోపించారు. యూని వర్సిటీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించలేదని మండిపడ్డారు.కాగా, మంగళవారం రాత్రి వేళ వీఐటీ యూనివర్సిటీకి చెందిన సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు నిరసన చేపట్టారు. క్యాంపస్‌లో కామెర్ల వ్యాప్తిపై యాజమాన్యం స్పందించడం లేదని ఆగ్రహించారు. భద్రతా సిబ్బంది తమను కొట్టినట్లు స్టూడెంట్స్ ఆరోపి ంచారు. ఈ నేపథ్యంలో విధ్వంసానికి పాల్పడ్డారు. ప్రాంగణంలోని పలు విభాగాలను ధ్వంసం చేశారు. బస్సులు, కార్లను తగులబెట్టారు. అంబులెన్స్‌ను ధ్వంసం చేశారు.మరోవైపు యూనివర్సిటీలో పరిస్థితి అదుపుతప్పింది. దీంతో ఐదు పోలీస్ స్టేషన్ల నుంచి భారీగా పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరిస్థితిని అదుపు చేశారు. క్యాంపస్‌లో కలుషిత ఆహారం, నీరు కారణంగా కామెర్ల వ్యాప్తి, విద్యార్థులపై గార్డుల దాడి, విధ్వంసం వంటి సంఘటనలపై పోలీసులు, జిల్లా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.అయితే విద్యార్థులు ఎవరూ కూడా అనారోగ్యంతో మరణిం చలేదని రిజిస్ట్రార్ తెలిపారు. అవాస్తవాలు ప్రచారం చేయవద్దని కోరారు. యూనివర్సిటీలో ఉద్రిక్తతల నేపథ్యంలో నవంబర్ 30 వరకు సెలవు ప్రకటించారు. ఈ నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులు తమ ఊర్లకు బయలుదేరారు


# రాజకీయ రణక్షేత్రాలుగా గ్రామాలు !

గ్రామాల్లో మళ్లీ సందడి మొదలయ్యింది. పంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ హడావిడి జోరందుకుంది. పార్టీ రహితంగానే ఎన్నికలు జరగనున్నప్పటికీ అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే సర్పంచ్ పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో గ్రామాలు ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా పల్లె పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదలైంది. మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించగా, మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. మూడు దశల్లో నిర్వహించే గ్రామ పంచాయతీల పేర్లను యంత్రాంగం ఖరారు చేసింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. కాగా, దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి. ఇవి పార్టీ రహితమే అయినా, పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. అయితే ఇప్పటికే ఓసారి సర్కారు చేసిన హడావుడిని నమ్మి ఆశావహులు, భారీగా ఖర్చు చేసి షెడ్యూల్ రద్దు కావడంతో నిరాశ చెందారు. ఇప్పుడు మరోసారి షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో తలమునకలయ్యారు. కోర్టులో కేసు ఉందని తెలిసినా సర్కారు చేసిన హడావుడిని నమ్మిన ఆశావహులు, ఇప్పటికే తమ ప్రయత్నాల్లో మునిగి తేలారు. ఆ మేరకు భారీగా ఖర్చు చేశారు. నిజానికి ఎన్నికల నిబంధనల ప్రకారం చూస్తే.. సర్పంచ్, వార్డు మెంబర్ల విషయానికొస్తే ఐదు వేలకు పైగా జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ బరిలో ఉండే అభ్యర్థి 2.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 50వేలు.. అలాగే ఐదు వేల లోపు జనాభా ఉంటే అక్కడ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు, వార్డుమెంబర్ అభ్యర్థి 30వేలలోపు ఖర్చు చేయాలి. అయితే ఆచరణలో జరిగే ఖర్చులకు ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనలకు ఎప్పుడూ పొంతన ఉండదన్న విషయం తెలిసిందే. అయితే సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గుచూపుతారు. కానీ, గతంలోనే షెడ్యూల్ జారీచేయగా, అప్పుడు చాలా మంది అభ్యర్థులు భారీగా ఖర్చు పెట్టారు. తీరా ఆ షెడ్యూల్ రద్దుకావడంతో తీవ్ర నిరాశ చెందారు. ఇక ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇది లా ఉంటే పల్లెల్లో పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ రహిత ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. గతంలో ఓ మారు నోటిఫికేషన్ విడుదల, రద్దు కావడంతో అప్పటికే సిద్దంగా ఉన్న అభ్యర్థులు మళ్లీ పోటీకి రంగం సిద్దం చేసుకున్నారు. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తరవాత నిర్వహించాలని నిర్ణయించడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రమే ఎన్నికలు జరుగబోతున్నాయి. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మూడు వారాల సమయంలోనే మొత్తం ప్రక్రియ ముగియనుండంతో గ్రామాలు కేంద్రంగా రాజకీయ పార్టీలు బలాబలాలకు రంగం సిద్ధం అయ్యింది. 27తో తొలి దశ ఎన్నికల ప్రక్రియ మొదలై డిసెంబర్ 17తో మూడో దశ పంచాయతీ ఎన్నికలు ముగుస్తాయి. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. అదికూడా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే పోలింగ్ జరగ నుండడంతో గ్రామాల్లో ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు. డిసెంబర్ 11న తొలిదశ, డిసెంబర్ 14న రెండో దశ, డిసెంబర్ 17న మూడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో నామినేషన్ల పర్వం కూడా వెంటనే మొదలయ్యింది. సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఇక మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల సంఘం నుంచి ఎన్నికల ప్రకటన ఉంటుందని తెలిసి హడావిడిగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిందని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. మరోవైపు



మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు కూడా పంపిణీ చేశారు. కొన్ని చోట్ల రుణాల పంపిణీ సంపూర్ణంగా అందివ్వలేదు. మొత్తానికి చీరల పంపిణీని ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టినప్పటికీ క్షేత్ర స్థాయిలో మహిళా లోకం నుంచి స్పందన ఎలా ఉంటుందన్నది చూడాలి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి నుంచి ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు.తొలి విడతలో ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. రెండో విడతలో పోటీ చేసే వారికి షెడ్యూల్ జారీ నుంచి మొదలు పెడితే అదనంగా నాలుగైదు రోజులు కలిసి వస్తోంది. తుది విడతలో పోటీ చేసే వారికి దాదాపుగా మూడు వారాల సమయం దక్కుతోంది. ప్రచారా నికి అధిక సమయం దక్కడం ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా తుది విడత అభ్యర్థుల్లో ఉంది.

# నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి




## వ్యూహాలు పన్నుతున్న ప్రధాన పార్టీ నేతలు

**నిజామాబాద్,నవండర్26:** ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి మొదలయ్యింది. ప్రధాన ప్రతిపక్షం ఇందుకు వ్యూహాలు పన్నుతోంది. అలాగే అధికార కాంగ్రెస్ పట్టుకోసం ప్రయత్నిస్తోంది. బిజెపి కూడా తన పట్టును నిలుపుకునేందుకు సిద్దంగా ఉంది. మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ఇప్పటికే కార్యక్షేత్రంలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి ప్రభుత్వ సలహాదరు సుదర్శన్ రెడ్డి, మరో సలహాదరు షబ్బీర్ అలీలకు ఇద పరీక్ష. ఇక బిజెపి ఎంపి అరవింద్ కూడా తమ పార్టీ కోసం ఎమ్మెల్యేలను కలుపుకుని ముందుకు సాగనున్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించ నుండడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. గంట విరామం తర్వాత మధ్యాహ్న 2గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ షురూ అవుతుంది. గతంలోనే ఓ మారు నోటిఫికేషన్ రావడంతో అప్పటికే అధికారులు సిద్దంగా ఉన్నారు. ఇప్పుడు అదే విధానంతో ముందుకు సాగనున్నారు. నిజామాబాద్ జిల్లాలో 545 పంచాయితీలు, 5022 వార్డులు ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలో 532పంచాయితీలు, 4656 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం బుదవారం మొదలు అయ్యింది. రెండో విడత నవంబర్ 30న, 3వ విడత నామినేషన్ల పర్వం డిసెంబర్ 3న ప్రారంభం కానుంది. తొలి విడతకు, రెండో విడతకు మధ్య రెండు రోజుల సమయం ఉంటుంది. రెండో విడతకు మూడో విడతకు మధ్య కూడా రెండు రోజుల సమయాన్ని ఇచ్చింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం నుంచి పోలింగ్, కౌంటింగ్ ముగింపునకు మధ్య 14 రోజుల సమయాన్ని ఎన్నికల సంఘం ఇచ్చింది. నిజామాబాద్ జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉండగా మూడు విడతల్లో ఒక్కో విడుత ఎన్నికల్లో చేర్చారు. మొదటి విడుతలో బోధన్ డివిజన్ పరిధిలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పొతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, నవీపేట మండలాలున్నాయి. రెండో విడతలో నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ధర్పల్లి, డిచ్‌పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, జక్రాన్‌పల్లి మండలాలు పేర్కొన్నారు. మూడో విడుతలో ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆర్మూర్, ఆలూర్, బాల్కొండ, భీంగల్, డొంకేశ్వర్, కమ్మర్‌పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట, వేల్పూర్, ఏర్గట్ల మండలాలున్నాయి. కామారెడ్డి జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. ఇందులో మొదటి విడుతలో కామారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని భిక్కనూర్, బీబీపేట, దోమకొండ, కామారెడ్డి, మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట, రామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి మండలాలకు పోలిం గ్ ఉంటుంది. రెండో విడుతలో బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగంపేట, నాగిరెడ్డిపేట, గాం ధారి, ఎల్లారెడ్డి, మహ్మద్‌నగర్, నిజాంసాగర్, పిట్లం మండలాలకు ఎన్నికలు ఉంటాయి. మూడో విడుతలో ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్దకొడప్‌గల్ మండలాలు ఉన్నాయి.

# రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో ఎన్నికలు నిలిపివేత

## కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల సంఘం ఆదేశాలు

## మిగతా గ్రామాల్లో మొదలైన సర్పంచ్ హడావిడి

**కరీంనగర్,నవంబర్26:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు నిలి పివేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాంచం ద్రాపూర్‌కు అనుబంధంగా ఉన్న కుర్మపల్లి కొత్త పంచాయతీగా ఏర్పాటు కాగా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని రాంచంద్రాపూర్ గ్రామస్తులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎన్నికల సంఘం ఈ రెండు గ్రామాల్లో ఎన్ని కలు నిలిపివేసింది. జిల్లాల వారీగా మూడు విడుతల్లో జరిగే మం డలాలు కరీంనగర్ జిల్లాలో మొదటి విడుత గంగాధర, రామ డుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ ఉన్నాయి. రెండో విడుతలో చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్, శంకరపట్నం,మూడో విడుత వీణవంక, ఇల్లం దకుంట, జమ్మికుంట, హుస్నాబాద్, సైదాపూర్(వీ) ఉన్నాయి.ఇక జగిత్యాల జిల్లాలోదటి విడుత మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఉన్నాయి. రెండో విడుతలో జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, సారంగాపూర్, రాయికల్, బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల ఉన్నాయి. మూడో విడుతలో ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో మొదటి విడుత మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, కాల్వశ్రీరాంపూర్ ఉన్నాయి. రెండో విడుతలో పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం, జూలపల్లి, మూడో విడుతలో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల



ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడతలో రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ, కోనరావుపేట,చందుర్తి, రెండో విడతలో బోయినపల్లి, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, మూడో విడుత గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట ఉన్నాయి.దీంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థుల సందడి మొదలయ్యింది. బుధవారం నామినేషన్లు మొదలు కావడంతో తొలిదశ గ్రామాల్లో హడావిడి కనిపించింది.



# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**విజయవాడ,నవంబర్26:** మార్కెట్లో బంగారం ధర మరోమారు బాగానే పెరిగింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు రూ.1,27,050కి చేరుకుంది. అదేవిధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,16,460 గాను, 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ. 95, 290 గా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర పెరిగి.. 1,67,100 లుగా ఉంది. ఇటీవల లక్షా 30 వేల మార్క్ దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పెరుగుతున్నాయి. ఈ ఉదయం 7 గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.1,27,050 ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,16,460 ఉంది. వెండి కిలో ధర రూ.1,74,100గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో బంగారం 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.1,27,050. 22 క్యారెట్ల ధర రూ.1,16,460. కిలో వెండి ధర రూ.1,74,100గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,27,050, 22 క్యారెట్లు రూ.1,16,460. వెండి కిలో ధర రూ.1,67,100



# 20 నెలల క్రితమే ముగిసిన కాలపరిమితి

**హైదరాబాద్,నవంబర్26:** 2024 ఫిబ్రవరి ఒకటితో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. రాజ్యాం గంలోని 243(3) (ఏ) ఆర్టికల్ ప్రకారం పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను ఐదేళ్ల పదవీ కాలం ముగిసేలోపే నిర్వహించాల్సి ఉంటుంది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 14(2) ప్రకారం.. పంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగియడానికి మూడు నెలల్లోగా ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నది. పాలకవర్గాల గడువు పూర్తి కావడంతో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘంగతేడాది డిసెంబర్ 14న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. కానీ, ఆచరణలో మాత్రం ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. బీసీ రిజర్వేషన్లు, తదితర అంశాలను సాకుగా చూపి.. పంచాయతీ ఎన్నికల నిర్వహణను ఆలస్యం చేస్తూ వచ్చింది. అయితే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం సాధ్యం కాదని భావించి, తాజాగా పంచాయతీ ఎన్నిలకు పచ్చజెండా ఊపడంతో దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి.

DD9 వార్త
తెలుగు దినపత్రిక



# నిబంధనల ప్రకారం ధృవీకరణ పత్రాలకు దరఖాస్తులు చేయాలి

- టీఎస్ టీఎస్ జిల్లా మేనేజర్ ప్రదీప్ కుమార్



**నారాయణఖేడ్ :నవంబర్ 26** :నియమ నిబంధనల ప్రకారం కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు జారీ చేయబడాలంటే వినియోగదారులు సరైన విధంగా దరఖాస్తులు చేయాలని టీఎస్ టీఎస్ జిల్లా మేనేజర్ ప్రదీప్ కుమార్ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మీసేవ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాలలో అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీసేవ నిర్వాహకులతో మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేయదలిచిన అభ్యర్థులు కుల, నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకుంటారని, వాటిని పరిశీలించే సమయంలో ఎటువంటి లోపాలు లేకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులు చేయాలని తెలిపారు. వినియోగదారులు మీసేవ కేంద్రాలకు విచ్చేసినప్పుడు వారికి మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు సయ్యద్ షరీఫ్, ఆపరేటర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన కొత్త కురుమ శివకుమార్



**తుర్కయాంజల్ : నవంబర్ 26,** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ బుధవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. నవీన్ యాదవ్ ని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ కలిసి ప్రత్యేక అభినందదనలు తెలిపారు. నూతన ఉత్తేజంతో ప్రజలకు మరింత సేవ అందిస్తారని తనపై పార్టీకి ప్రజలకు నమ్మకం ఉందని శివకుమార్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరిస్తారని మంత్రి కూడా అవుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న తదితరులు పాల్గొన్నారు.

# గుడిపల్లి మండలం కుప్పం రెస్కో కి సొంత భవనం నిర్మించాలి



**గుడిపల్లి నవంబర్ 26** :కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి మండలంలో కుప్పం రెస్కో ఆఫీస్ అద్దె భవనంలో కొనసాగుతున్నది పాలకులు వెంటనే స్పందించి రెస్కో కు సొంత భవనం ఏర్పాటుకు కృషి చేయాలని పలువురు ప్రజలు కోరారు

## పిట్టలగూడెంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**గుర్రంపోడు: నవంబర్ 26,** :గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్, అధ్యాపకులు మస్న వేణుగోపాల్, బజ్జూరి గోవర్ధన్, బోడ వెంకన్న, అతియా అంజుమ్, సమీనా సుల్తానా, సిబ్బంది నక్కల రాజు, మర్రెడ్డి శ్రీలత, అబ్దుల్ కరీం, రాములు, ఖాజా పాషా, పాల్గొన్నారు.

## జూనూతల గ్రామంలో చేప పిల్లల పంపిణీ



**గుర్రంపోడు: నవంబర్ 26** :కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి మత్స కార్మిక సొసైటీ చేప పిల్లల పంపిణి సందర్భంగా బుధవారం జునూతల గ్రామం లో ముఖ్య అతిధులుగా పాల్గొన్నటువంటి జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి , సొసైటీ చైర్మన్ వాకిటి ఈదయ్య , ఉపాధ్యక్షులు గొడగు వెంకటయ్య, ఉపాధ్యక్షలు గుర్రం వెంకటయ్య, జనరల్ సెక్రటరీ వాకిటి చక్రవర్తి , సభ్యులు వాకిటి శివ , గుర్రం సత్తయ్య సభ్యులు, గుర్రం శ్రీకాంత్ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు కంచర్ల జానారెడ్డి , బెజవాడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ రూరల్ పోలీసుల రోడ్డు భద్రత చర్యలు

**జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్:నవంబర్ 26,** :కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్,ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతను మెరుగుపరిచే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కల్వర్ట్ వద్ద ప్రమాదాలకు దారితీసే ప్రాంతాలను గుర్తించి, అక్కడ పైపులను ఏర్పాటు చేసి వాటిపై రేడియమ్ స్టికర్లను అమర్చారు. రాత్రి వేళ వాహనదారులకు స్పష్టమైన దర్శనమిచ్చి ప్రమాదాలను తగ్గించేందుకు ఈ ఏర్పాట్లు దోహదం చేస్తాయన్నారు అధికారులు. ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు.

## గుర్రంపోడు మండలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం



**గుర్రంపోడు: నవంబర్ 26,** :తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల అభివృద్ధి కార్యక్రమం లో భాగంగా గుర్రంపోడు మండల కేంద్రంలో బుధవారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేసిన ఈ చేప పిల్లల ద్వారా గ్రామాల చెరువుల్లో చేపల ఉత్పత్తి పెంపొందించడంతో పాటు మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహదం కానుంది. ఈ కార్యక్రమంలో డిండి మత్స్య అభివృద్ధి అధికారి ఈసం మారయ్య, ఉద్యోగి సతీష్ పాల్గొని చేప పిల్లలను పంపిణీ చేశారు. అలాగే జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపల పెంపకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని తెలిపారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మెరుగైన ఆరోగ్య సూత్రాలను విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలి

- పరిశుభ్రత,పౌష్టికాహారంతో ఆరోగ్యం మెరుగు
- ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్‌లి



**పార్వతీపురం మన్యం జిల్లా. నవంబర్ 26** :సీతానగరం,నవంబర్26: మెరుగైన ఆరోగ్య అంశాలపై విద్యార్థి దశ నుండే అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. సీతానగరం జెడ్.పి ఉన్నత పాఠశాలను బుధవారం వైద్య బృందంతో సందర్శించారు. ఆర్.బి.ఎస్.కె లో బాగంగా విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఎంత మందికి స్క్రీనింగ్ పూర్తి చేశారు,4డి లు ఏమైనా గుర్తించారా అడిగి తెలుసుకొని యాప్ లో ఆన్లైన్ నమోదు పరిశీలించారు.పిహెచ్సీ పరిధిలో మొత్తం ఎన్ని స్కూల్స్ లో స్క్రీనింగ్ ఏ మేరకు జరిగింది అని వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. 4డి లు గుర్తించడంలో దృష్టి సారించాలన్నారు. కిశోర బాలికల్లో రక్తహీనత తో ఎవరైనా ఉన్నారా అని సిబ్బందిని ఆరా తీసి విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు.ఆరోగ్యం అంశాలపై విద్యార్థులకు గల ప్రతిభ ను పరీక్షించారు.హెల్త్ స్క్రీనింగ్ తో పాటు విద్యార్థులకు ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఐఈసి, ఫ్లిప్ చార్ట్ లు ఉపయోగించాని సూచించారు. అనంతరం డా. జగన్మోహన్ సూచనలు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు .ఆరోగ్యానికి ప్రధానమైనది పరిశుభ్రత,పోషకాహారం అని తద్వారా రోగనిరోధకశక్తి వృద్ధి చెంది వ్యాదులు దరి చేరకుండా ఉంటాయన్నారు. విద్యార్థులందరిచే చేతుల పరిశుభ్రతపై డెమో చేయించారు. ఆరోగ్యం మెరుగు పడే సూత్రాలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని హితవు పలికారు. వైద్య,విద్యా శాఖలు సమన్వయంతో ఉంటూ విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.ఉషారాణి, ప్రధానోపాధ్యాయులు ఐ. ప్రసన్న లక్ష్మి, సూపర్వైజర్ గోపాల్ నాయుడు,వైద్య సిబ్బంది లోకేశ్వరి, బంగారమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇవి సాధారణ ఎన్నికలు కావు

## బీసీ లకు, అగ్రవర్ణ పార్టీలకు జరుగుతున్న యుద్ధం

**మంచిర్యాల : నవంబరు 26** :ప్రతి జనరల్ స్థానంలోనూ బీసీలను గెలిపించుకుందాం..అగ్రవర్ణ నాయకులను ఓడించి బీసీల ఐక్యతను చాటుదాం.యువతరానికి పిలుపునిస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ..

తెలంగాణ రాష్ట్రం లో ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు, అగ్రవర్ణాల నాయకుల పార్టీలకు జరుగుతున్న యుద్ధం అని మహేష్ వర్మ పేర్కొన్నారు.

అన్ని పార్టీలకు సంబంధించిన బీసీలకు అండగా ఉండేది కేవలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ మాత్రమే అని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినప్పటికీ బీసీలు రాజ్యాధికారం సాధించడంలో మూల స్తంభంగా ఈ రోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న ఉన్నారని స్పష్టం చేశారు.

బీసీలను రిజర్వేషన్స్ పేరిట మోసం చేసిన అగ్రవర్ణ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 306 గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బహుజనులు పోటీ చేసి, ఒక్క అగ్రవర్ణ నాయకున్ని కూడా గెలవనివ్వకుండా చేయాలని, అగ్రవర్ణ నాయకులను ఓడగొట్టి బీసీల సత్తా చాటాలని కోరారు. ఇది కేవలం ఎన్నికలు కాదు,బీసీ బిడ్డలకు జరుగుతున్న అన్యాయంపై యుద్ధం. ఈ యుద్ధంలో మనం ఆత్మగౌరవంతో, ఓటు అనే ఆయుధంతో అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని అంతం చేయాలని పిలుపునిచ్చారు.మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 306 స్థానాల్లో బీసీల స్థానాలు పోను మిగిలిన జనరల్ 137 సర్పంచ్ స్థానాల్లో మన బీసీ బిడ్డలు పోటీ చేయాలని, ఏ ఒక్క అగ్రవర్ణ నాయకుడు పోటీ చేసినా, వారిని ఓడ గొట్టేందుకు అక్కడ తెలంగాణ రాజ్యాధికార పార్టీ పని చేస్తుందని స్పష్టం చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 306 స్థానాల్లో పోటి చేయాలనుకుంటున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మకు మీ వివరాలు పంపించాలని, అవసరమైతే ఫోన్ చేయాలని తెలిపారు.సర్పంచ్ గా పోటి చేయాలనుకుంటున్న అభ్యర్థులు 8008484689 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.వచ్చేది బీసీల రాజ్యమే అని ఈ యుద్ధంలో అగ్రవర్ణాలను ఓడగొట్టి బీసీ, బహుజనుల ఐక్యతను చాటాలని కోరారు, ఈ ఎన్నికల యుద్ధంతో అగ్రవర్ణ నాయకుల రాజకీయ సమాధులకు పునాది పడనుందని స్పష్టం చేశారు.



ఎక్కడికక్కడ యుద్ధ ప్రతిపాదికన ప్రజలను చైతన్యం చేస్తూ యువతరం కదలాలని పిలుపునిచ్చారు.అగ్రవర్ణ పార్టీలకు నాయకులకు ప్రజలు రాజకీయ సమాధులు కడతారని ముందుగానే గ్రహించి, ఈ రోజు సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవం చేస్తే లక్షల రూపాయలను ఎరగా వేస్తున్నారని అన్నారు. మీ అగ్రవర్ణాల నాయకులకు ఈ ఎన్నికలు చివరి ఎన్నికలని, రానున్న ఎన్నికల్లో కనీసం పోటీ చేసే ఆలోచన కూడా రాకుండా చేస్తామని, బీసీల జోలికొస్తే ఏం జరుగుతుందనే విషయాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూపిస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా ఉట్నూర్‌లో రాజ్యాంగ దినోత్సవంవేడుకలు

- అంబేద్కర్ అసోసియేషన్ ఆదివాసి విద్యార్థి సంఘం తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో....

**ఉమ్మడి ఆదిలాబాద్:నవంబర్ 26,:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఉట్నూర్ మండలం కేంద్రములో భారత రాజ్యాంగం ఆవిర్భవించిన దినమైన రాజ్యాంగ దినోత్సవం (కన్స్టిట్యూషన్ డే ) ను పురస్కరించుకుని, ఉట్నూర్‌లోని కాంబ్లే ప్రజ్ఞశీల్ స్వగృహంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు అర్పించి, రాజ్యాంగ రచన సందర్భంగా ఆయన చేసిన అపూర్వ సేవలను స్మరించారు.

ఈ ఘట్టం కార్యక్రమానికి గంభీరతను, రాజ్యాంగం పట్ల గౌరవాన్ని మరింతగా పెంచిందని వక్తలు అన్నారు,

రాజ్యాంగంపై జరుగుతున్న దాడులపై నేతల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దినోత్సవం కేవలం జ్ఞాపకార్థం కాదని,

దేశంలో రాజ్యాంగ విలువలు ఎదుర్కొంటున్న సవాళ్లను బహిర్గతం చేసే చర్చా వేదికగా మారిందని అన్నారు.

కాంబ్లే ప్రజ్ఞశీల్ ౦ ఉపాధ్యక్షులు, అంబేద్కర్ అసోసియేషన్...

ప్రజ్ఞశీల్ మాట్లాడుతూ సీబీఐ, ఇడి, ఈసీ, ఎన్ ఆర్ హెచ్ సి వంటి స్వతంత్ర రాజ్యాంగ సంస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు తీవ్రమైపోయాయని,ఫెడరల్ వ్యవస్థపై ఒత్తిడులు, రిజర్వేషన్ వ్యవస్థను బలహీనపరిచే కుట్రలు, సెక్యులరిజం పై దాడులు దేశ ప్రజాస్వామ్యానికి ముప్పని ఆవేదన వ్యక్తం చేశారు.అంబేద్కర్ రాజ్యాంగం రాశారు దాన్ని రక్షించేది ప్రజలే” అని స్పష్టం చేశారు.సీడం జంగు దేవ్ రాష్ట్ర నాయకులు, ఆదివాసి విద్యార్థి సంఘంతదితరులు పాల్గొన్నారని ఒకప్రకటనలో పేర్కొన్నారు.జంగు దేవ్ ఆదివాసులపై జరుగుతున్న న్యాయవిరుద్ధ చర్యలను వివరించారు.



ఎఫ్ ఆర్ ఏ 2006, పేసా 1996, 5వ షెడ్యూల్ చట్టాలు అమలు కాని పరిస్థితుల్లోఆదివాసుల భూములు, హక్కులు, గ్రామసభ అధికారాలు తగ్గిస్తుండడం ఆందోళనకరమని పేర్కొన్నారు.“ఆదివాసి హక్కులు రాజ్యాంగం ఇచ్చినవే%%% వాటిని కాపాడటం రాజ్యాంగాన్ని కాపాడడమే” అన్నారు.

జాడి వెంకటేష్ నేత జిల్లా అధ్యక్షులు, టి ఎస్ ఎస్ ఓ

జాడి వెంకటేష్ నేత మాట్లాడుతూఎస్సీ ఎస్టీ లకు రాజ్యాంగం ఇచ్చిన కీలక శక్తి పత్రాలను వివరించారు:ఆర్టికల్ 17, ఆర్టికల్ 15(4), 16(4), ఆర్టికల్ 46, ఎస్సి/ఎస్టీ అట్రోసిటీస్ యాక్ట్,ఎఫ్ ఆర్ ఏ, పేసా వంటి చట్టాలు అణగారిన వర్గాలకు రక్షణ కవచమని అన్నారు.ఈ రక్షణలను బలహీనపర్చే ప్రయత్నాలు జరిగితే, సమానత్వ భావననే కోల్పోతాం” అని హెచ్చరించారు.

మంగం దీపక్ ౦ జిల్లా నాయకుడు, ఆదివాసి విద్యార్థి సంఘం

మంగం దీపక్ గారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ వ్యవహారాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా సాగుతున్నాయని పేర్కొన్నారు.విద్య ప్రైవేటీకరణ, కాంట్రాక్టు ఉద్యోగాలు, రిజర్వేషన్లను నీరుగార్చే విధానాలు,మత ద్వేషాలను రెచ్చగొట్టడం ఇవన్నీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్న ప్రమాదకర సంకేతాలని అన్నారు.ఈ పరిస్థితుల్లో యువతే ముందుకు వచ్చి రాజ్యాంగం కాపాడాలి.అంబేద్కర్ చూపిన మార్గమే దేశ భవిష్యత్తు.” అని గట్టిగా అన్నారు.

# సాలూరు మున్సిపల్ ఆఫీసు లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, నవంబర్ 26:** ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటారు.దీనిని ‘సంవిధాన్ దివస్’ అని కూడా పిలుస్తారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడింది. 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది. అప్పటి నుండి, రాజ్యాంగం భారతదేశ మార్గాన్ని, ప్రక్రియను విజయవంతంగా మార్గనిర్దేశం చేస్తోంది. భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం దాని రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సహకారాన్ని గుర్తించడం రాజ్యాంగ దినోత్సవ వేడుక తదుపరి కార్యకలాపాల లక్ష్యం. 2019 నవంబర్ 26 నుండి భారతదేశం అంతటా రాజ్యాంగ దినోత్సవ వేడుకల కోసం ఏడాది పొడవునా కార్యకలాపాలు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యకలాపాలు భారత రాజ్యాంగంలో వ్యక్తీకరించబడిన సూత్రప్రాయ విలువల పట్ల భారతీయులను పునరుద్ఘాటించడం భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పౌరులు తమ సరైన పాత్ర పోషించేలా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇంకా ఈ వేడుక భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక విధుల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి.ఎం ప్రసాద్ , డి.ఈ బి.వి.ప్రసాద రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తుగా ఓడిన టీమిండియా

- సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన దక్షిణాఫ్రికా
- రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఘన విజయం
- 140 పరుగులకే కుప్పకూలిన భారత్
- 408 పరుగుల భారీ తేడాతో గెలుపు



భారత క్రికెట్ జట్టుకు టెస్టుల్లో మరో ఘోర ఓటమి ఎదురైంది. గతేడాది న్యూజిలాండ్ చేతిలో 0-3తో వైట్ వాష్ అయిన భారత జట్టు.. సరిగ్గా ఏడాది తర్వాత మరోసారి వైట్ వాష్ అయ్యింది. అయితే ఈసారి సౌతాఫ్రికా చేతిలో.. రెండో టెస్టులో ఘోరంగా ఓడింది. ఏకంగా 408 పరుగు తేడాతో చిత్తు చిత్తుగా ఓడింది. ఈ క్రమంలో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-0తో దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసింది. కాగా భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇన్ని పరుగుల తేడాతో ఓడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మ్యాచ్‌ను డ్రా చేసుకోవాలంటే చివరి రోజంతా క్రీజులో నిలవాల్సిన పరిస్థితిలో.. ఓవర్ నైట్ స్కోరు 27/2 తో ఐదో రోజు రెండో ఇన్నింగ్స్‌ను భారత్ కొనసాగించింది. అయితే మరో 113 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లను కోల్పోయింది. టీమిండియా బ్యాటర్లలో రవీంద్ర జడేజా (54 87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు) హాఫ్ సెంచరీ చేశాడు. యశస్వి జైస్వాల్ (13), సాయి సుదర్శన్ (14), వాషింగ్టన్ (16) లు మినహా మిగిలిన అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ హార్మర్ ఆరు వికెట్లు తీశాడు. కేశవ్ మహరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సేనురన్ ముత్తుసామిలు చెరో వికెట్ పడగొట్టారు. యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6), సాయి సుదర్శన్(14), కుల్దీప్ యాదవ్(5), ధ్రువ్ జురెల్(2), రిషభ్ పంత్(13), వాషింగ్టన్ సుందర్(16), మహమ్మద్ సిరాజ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. సౌతాఫ్రికా బౌలర్లలో సిమన్ హార్మర్(6/37) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సీనర్ ముత్తుసామి తలో వికెట్ తీసారు. రెండో ఇన్నింగ్స్‌ల్లో కలిపి భారత్.. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోర్‌ను కూడా చేయలేకపోయింది. రోడ్డులాంటి పిచ్‌పై భారత బ్యాటర్లు విఫలమవ్వడం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) సెంచరీ సాధించగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. మార్కో జాన్సెన్ 6 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఇప్పటికే ఈ సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ డ్రా అయినా సిరీస్‌ను ఆ జట్టే కైవసం చేసుకుంటుంది. మ్యాచ్ సంక్షిప్త స్కోరు..దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్-489 ఆలౌట్‌భారత తొలి ఇన్నింగ్స్-201 ఆలౌట్‌దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్-260 5 డిక్లేర్ భారత్ రెండో ఇన్నింగ్స్-140 ఆలౌట్

# కన్నీటి పర్యంతమైన రిషభ్ పంత్, గంభీర్!

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా మరో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే పరుగుల పరంగా టీమిండియాకు అతిపెద్ద ఘోర పరాజయం ఇది. దాంతో సౌతాఫ్రికా ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ విజయాన్నందుకుంది .549 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 140 549 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 140 పరుగులకే కుప్పకూలింది. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా(87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో సిమన్ హార్మర్(6/37) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సీనర్ ముత్తుసామి తలో వికెట్ తీసారు. టీమిండియా పరాజయం ఖాయమైన క్షణం తాత్కలిక కెప్టెన్ రిషభ్ పంత్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఉబికి వస్తున్న దు:ఖాన్ని రిషభ్ పంత్ ఆపుకునే ప్రయత్నం చేశాడు. కన్నీళ్లను తుడుచుకుంటూ కనిపించాడు. మరోవైపు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా తీవ్ర బాధలో కనిపించాడు. ఈ ఓటమిని ఈ ఇద్దరూ ఏ మాత్రం జీర్ణించుకోలేకపోయారు. ఈ




ఇద్దరూ బాధపడుతూ ఉన్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో రిషభ్ పంత్ భావోద్వేగంగానే మాట్లాడాడు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకపోవడంతోనే ఓటమిపాలయ్యామని చెప్పాడు. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని మరింత మెరుగవ్వుతామని తెలిపాడు. మరోవైపు గౌతమ్ గంభీర్ ఈ ఓటమికి తనతో సహా జట్టులోని ప్రతీ ఒక్కరు నిందలు పడాల్సిం దేనని అభిప్రాయపడ్డాడు. హెడ్ కోచ్‌గా తన భవితవ్యాన్ని బీసీసీఐ నిర్ణయిస్తుందని చెప్పాడు. జట్టు కంటే ఎవరూ ఎక్కువ కాదని తాను తరుచూ చెబుతూ ఉంటానని గుర్తు చేశాడు. అయితే తన హయాంలోనే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌తో పాటు ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా టెస్ట్ సిరీస్ సమం చేసుకుందని తెలిపాడు.

# ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలి

- టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్
- ప్రజల నుంచి మద్దతు అద్భుతం: రోహిత్ శర్మ




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించాలని ఉందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఉన్నామని తన మనసులోని మాటను బయటపెట్టాడు.అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకటన కార్యక్రమానికి సూర్యకుమార్ యాదవ్‌తో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, భారత మహిళల వన్డే సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అప్‌కమింగ్ టీ20 టోర్నీకి రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ఐసీసీ నియమించింది.షెడ్యూల్ ప్రకటన సందర్భంగా హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించాడు. అందుకు సూర్య.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించాలనుకుంటున్నాం.'అని నవ్వుతూ బదులిచ్చాడు.ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీ ఫైనల్లో భారత్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఆస్ట్రేలియా చేతిలో మాత్రం భంగపడింది. తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఈ క్రమంలోనే అదే మైదానంలో ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకునే యోచనలో తమ జట్టు ఉందని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు.ఈ టోర్నీలో పాకిస్తాన్, యూఎస్ఏ, నెదర్లాండ్స్, నమీబియాతో భారత్ గ్రూప్-ఏలో ఉంది. ఫిబ్రవరి 7న అమెరికాతో ముంబై వేదికగా జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. గ్రూప్-ఏ చాలా బాగుందని చెప్పిన సూర్యకుమార్ యాదవ్.. టీ20ల్లో ఎప్పుడు ఏ జట్టు బాగా ఆడుతుందో చెప్పలేమన్నాడు. ఇద్దరు బ్యాటర్లు, ఇద్దరు బౌలర్లు సత్తా చాటితే ఫలితం మారిపోతుందని అని చెప్పుకొచ్చాడు.పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు తమ కుర్రాళ్లు ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటారని సూర్య తెలిపాడు. ఆసియా కప్‌లో ఆ జట్టుతో తమకు మంచి అనుభవం దక్కిందని గుర్తు చేసుకున్నాడు. తమ ఫోకస్ ఎప్పుడూ క్రికెట్‌పైనే ఉంటుందని, ఇతర విషయాలను పట్టించుకోమని నవ్వుతూ బదులిచ్చాడు. ప్రపంచకప్‌లో పాక్‌తో పోరు మంచి మ్యాచ్ అవుతుందని చెప్పాడు.రోహిత్ శర్మ మాత్రం ఏ జట్టుతోనైనా పర్లేదని, కానీ భారత్ ఫైనల్ చేరాలని, విజేతగా నిలవాలని కోరుకుంటున్నానని తెలిపాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది (వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలవాలని తాను కోరుకుంటున్నానని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ప్రత్యర్థి ఎవరనేది అనవసరమని టీమిండియా ఫైనల్ చేరడమే ముఖ్యమన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ ఓటమికి ప్రతీకారం అవసరం లేదని, జరిగిందేదో జరిగిపోయిందని తెలిపాడు. సూర్యకుమార్ యాదవ్ బాధలో ఆసీస్‌ను ఓడించాలనే మాట అన్నాడని చెప్పాడు. హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించగా.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకుంటాం'అని నవ్వుతూ బదులిచ్చాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన రోహిత్ శర్మ గతం గతః అని, ఫైనల్లో ప్రత్యర్థి ఎవరూ? అనేది అనవసరమని అభిప్రాయపడ్డాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ భారత్‌లో జరుగుతుండటం గొప్ప విషయం. బ్రాండ్ అంబాసిడర్‌గా కొత్త పాత్రలో ఈ టోర్నీతో అనుబంధం కలిగి ఉండటం చాలా సంతోషంగా ఉంది. ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లకు నా శుభాకాంక్షలు. వారికి మంచి అనుభూతి దక్కాలని, భారతదేశ ఆతిథ్యాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ కోసం మా కుర్రాళ్లు ఉత్సాహంగా ఉన్నారు. భారత జట్టు తరపున మైదానంలోకి దిగినప్పుడు ఆ భావోద్వేగం చాలా భిన్నంగా ఉంటుంది. సొంతగడ్డపై ఆడటం భిన్నమైన అనుభూతినిస్తోంది. ఒత్తిడి కూడా ఉంటుంది. కానీ ప్రజల నుంచి వచ్చే మద్దతు మాత్రం అద్భుతం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది

- జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి
- మ్యాచ్ అనంతరం రిషభ్ పంత్



జట్టుగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోకపోవడంతోనే ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నామని టీమిండియా తాత్కలిక టెస్ట్ కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. ప్రత్యర్థి తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని చెప్పాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ విజయంతో సౌతాఫ్రికా 2-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది.93 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. గతేడాది ఇదే సమయంలో న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను 3-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ గెలిచింది.మ్యాచ్ అనంతరం మాట్లాడిన రిషభ్ పంత్.. ఈ ఘోర పరాజయం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నాడు. సౌతాఫ్రికా తమ కంటే మెరుగ్గా ఆడిందని కొనియాడాడు. 'ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి. మా కంటే బాగా ఆడిన సౌతాఫ్రికాకు ఈ గెలుపు దక్కాల్సిందే. సిరీస్ మొత్తం వారు ఆధిపత్యం చెలాయించారు. అయితే క్రికెట్‌ను ఏ మాత్రం తేలికగా తీసుకోవద్దనే విషయం మరోసారి స్పష్టమైంది.సొంతగడ్డపై ఆడుతున్నామనే అడ్వాంటేజ్ ఉన్నా.. కొన్నిసార్లు మ్యాచ్‌లో ముందంజలో నిలిచినా.. వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయాం.

# పాకిస్థాన్ కంటే దిగజారిన భారత్



సౌతాఫ్రికాతో ఘోర పరాజయం అనంతరం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో భారత్ స్థానం దిగజారింది. దాయాదీ పాకిస్థాన్ కంటే భారత్ స్థానం కిందకు పడిపోయింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని భారత జట్టు 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై ఇది మూడో క్లీన్ స్వీప్ కాగా.. వరుసగా రెండోది. ఈ రెండు పరాజయాలు కూడా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలోనే ఎదురు కావడం భారత టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై ఆందోళన రేకెత్తిస్తోంది. తాజా పరాజయంతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా ఏకంగా ఐదో స్థానానికి పడిపోయింది. శత్రు దేశం పాకిస్థాన్ భారత్ కంటే ముందు నిలవడం చూసి అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంగ్లండ్ పర్యటనతో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభించిన భారత్ ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో నాలుగు గెలిచి మరో నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా కొనసాగుతుండగా.. సౌతాఫ్రికా రెండో స్థానంలో నిలిచింది. శ్రీలంక, పాకిస్థాన్ భారత్ కంటే ముందు న్నాయి. గత రెండేళ్లలో సొంతగడ్డపై భారత టెస్ట్ టీమ్‌కు ఇది రెండో వైట్‌వాష్. గతేడాది ఇదే సమయంలో భారత్ 0-3తో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్ అయ్యింది. ఈ పరాజయంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. అప్పుడు కూడా స్పిన్ పిచ్‌పై భారత బ్యాటర్లు విఫలమై మూల్యం చెల్లించుకున్నారు. ఆ తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓడిపోగా.. సీనియర్ ఆటగాళ్లు అయిన రవిచంద్రన్ అశ్విన్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు.టెస్ట్ టీమ్ పగ్గాలు అందుకున్న శుభ్‌మన్ గిల్.. ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చి ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేశాడు. కానీ తాజా సిరీస్‌కు అతను గాయంతో దూరం కాగా.. టీమిండియా మునుపటి ఫలితా న్నే రిపీట్ చేసింది. ఈ సిరీస్ తర్వాత టీమిండియాకు టెస్ట్‌ల్లో సుదీర్ఘ విరామం దొరకనుంది. వచ్చే ఏడాది అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడనున్న భారత్.. మళ్లీ 2027లోనూ టెస్ట్ సిరీస్‌లు ఆడనుంది. ఈ సుదీర్ఘ విరామాన్ని టీమిండియా టెస్ట్ టీమ్ బలోపేతం తానికి ఉపయోగించుకోవాలనే చర్చ జరుగుతోంది.

గురువారం
నవంబర్ 27 2025
DD9 వార్త



# లైకాతో వివాదం..

## నటుడు విశాల్‌కు కోర్టులో చుక్కెదురు




ప్రముఖ తమిళ నటుడు విశాల్‌కు మద్రాసు హైకోర్టులో పాక్షిక ఊరట లభించింది. అదే సమయంలో న్యాయస్థానం నుంచి ఓ తీవ్రమైన ప్రశ్న కూడా ఎదురైంది. లైకా ప్రొడక్షన్స్‌కు చెల్లించాల్సిన రుణ వివాదంలో విశాల్‌ను దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించేందుకు సిద్ధమేనా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ కోసం ఫైనాన్షియర్ అన్బుచెళియన్ నుంచి తీసుకున్న రూ. 21.29 కోట్ల రుణాన్ని లైకా సంస్థ చెల్లించింది. ఆ మొత్తం తిరిగి ఇచ్చే వరకు విశాల్ తన సినిమాల హక్కులను లైకాకు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. అయితే విశాల్ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి సినిమాలు విడుదల చేశారని లైకా కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో 30 శాతం వడ్డీతో అసలు చెల్లించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ విశాల్ అప్పీల్ చేశారు. సోమవారం ఈ అప్పీల్‌పై జస్టిస్ ఎస్ఎం సుబ్రహ్మణ్యం, జస్టిస్ ముహమ్మద్ షఫీక్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. విశాల్ తరఫు న్యాయవాది వాదిస్తూ 30 శాతం వడ్డీ చట్టవిరుద్ధమని, వడ్డీనే రూ. 40 కోట్లకు చేరుకుంటుందని తెలిపారు. లైకా చెబుతున్నట్లు విశాల్ ధనవంతుడు కాదని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తులు "అయితే విశాల్‌ను దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించమంటారా?" అని ప్రశ్నించారు. 30 శాతం వడ్డీని దోపిడీగా అభివర్ణించిన ధర్మాసనం సింగిల్ జడ్జి ఉత్తర్వులపై మధ్యంతర స్టే విధించింది. అయితే, రూ. 10 కోట్లను కోర్టులో డిపాజిట్ చేయాలని విశాల్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం..

## ఐక్యరాజ్యసమితితో కీలక భాగస్వామ్యం



ప్రముఖ సినీ నటి సమంత మహిళలపై పెరుగుతున్న ఆన్‌లైన్ వేధింపులకు వ్యతిరేకంగా పోరాడేందుకు ముందుకొచ్చారు. ఈ బృహత్కార్యం కోసం ఆమె ఐక్యరాజ్యసమితికి చెందిన 'యూఎన్ విమెన్ ఇండియా'తో చేతులు కలిపారు. ఆన్‌లైన్ వేదికగా మహిళలపై జరుగుతున్న హింసను అంతం చేయడమే లక్ష్యంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు 16 రోజుల పాటు జరిగే ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాలుపంచుకుంటున్నట్లు సమంత ఇంతకు ముందే స్వయంగా వెల్లడించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో తనకున్న 37 మిలియన్ల ఫాలోవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను పంచుకున్నారు. "సోషల్ మీడియాలో అసభ్యకరమైన కామెంట్స్, ఆన్‌లైన్ బెదిరింపులు, డీప్ ఫేక్ ఫొటోల వంటి అనేక రూపాల్లో మహిళలు హింసకు గురవుతున్నారు. ఒకప్పుడు ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ స్క్రీన్‌లపైకి చేరాయి. ఇది మానసికంగా కుంగదీస్తుంది, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఎన్నోసార్లు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నానని తెలిపారు.

మహిళల్లో ఈ అంశంపై అవగాహన పెంచడమే ఈ ప్రచార కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సమంత స్పష్టం చేశారు. ఆన్‌లైన్ హింసను అరికట్టడానికి మరింత బలమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు సమంత పేర్కొన్నారు.

# బాలయ్య-గోపీచంద్ మలినేని సినిమా షురూ..

## యోధుడిగా నటసింహం

డిసెంబర్ మూడో వారం నుంచి రెగ్యులర్ షూటింగ్



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. 'వీర సింహా రెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ సినిమాకు 'ఎన్‌బీకే 111' అనే వర్కింగ్ టైటిల్ ఖరారు చేశారు. సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకులు బోయపాటి శ్రీను, బాబి కొల్లి, బుచ్చిబాబు, నిర్మాత కేఎస్ రామారావు తదితర సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ చిత్రాన్ని భారీ చారిత్రక యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ శక్తిమంతమైన యోధుడి పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం తెలిపింది. గోపీచంద్ మలినేని ఈ సినిమా కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అంతర్జాతీయ స్థాయిలో యాక్షన్ సన్నివేశాలను తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో బాలకృష్ణ సరసన స్టార్ హీరోయిన్ నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీ రామరాజ్యం' చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ పునరావృతం అవుతుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం 'అఖండ 2' ప్రచార కార్యక్రమాల్లో ఉన్న బాలయ్య, డిసెంబర్ మూడో వారం నుంచి 'ఎన్‌బీకే 111' రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొననున్నారు.

## సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న

# 'ఆంధ్రా కింగ్ తాలూకా'



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో వస్తున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తమ ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించింది. "ఆంధ్రా కింగ్ తాలూకా చిత్రానికి సర్టిఫికెట్ వచ్చింది. అందరూ చూడదగ్గ సినిమా. నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్. బుకింగ్స్ ఇప్పుడు ఓపెన్ అయ్యాయి" అని పోస్ట్ చేసింది.

ఈ సినిమాపై రామ్ పోతినేని భారీ అంచనాలు పెట్టుకున్నారు. నటుడిగానే కాకుండా ఈ చిత్రంతో ఆయన గేయ రచయితగా కూడా అరంగేట్రం చేస్తున్నారు. 'నువ్వుంటే చాలే' అనే పాటకు రామ్ స్వయంగా సాహిత్యం అందించారు. వివేక్-మెర్విన్ ద్వయం స్వరపరిచిన ఈ పాటను ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఆలపించడం విశేషం. ఒక అభిమాని (సాగర్) బయోపిక్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఓ ప్రముఖ నటుడు (సూర్య కుమార్) పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# జీడీ నాయుడు బయోపిక్...

## షూటింగ్ కు హెూండా గోల్డ్‌వింగ్ బైక్ పై వచ్చిన మాధవన్



విలక్షణ నటుడు ఆర్. మాధవన్ ప్రస్తుతం ప్రతిష్ఠాత్మక బయోపిక్ 'జీడీఎన్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. భారతీయ పారిశ్రామిక మార్గదర్శకుడు, సాంకేతిక రూపకర్త గోపాలస్వామి దొరైస్వామి నాయుడు (జీడీ నాయుడు) జీవిత కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ చిత్రీకరణ విదేశాల్లో శరవేగంగా జరుగుతోంది. ఈ సందర్భంగా మాధవన్ సోషల్ మీడియా వేదికగా అభిమానులకు షూటింగ్ విశేషాలను పంచుకుంటూ వారిలో ఆసక్తిని పెంచుతున్నారు. తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఆసక్తికరమైన వీడియోను పోస్ట్ చేశారు. ఆ వీడియోలో మాధవన్, అత్యంత ఆధునికమైన హెూండా గోల్డ్‌వింగ్ స్పోర్ట్స్ టూరింగ్ బైక్‌పై షూటింగ్ లొకేషన్‌కు రావడం చూడొచ్చు. బైక్ ఆపిన తర్వాత, "జీడీ నాయుడు గారి సినిమా షూటింగ్‌కు రావడానికి ఇదే అత్యుత్తమ మార్గం. మీరేమంటారు?" అని నవ్వుతూ ప్రశ్నించి, అక్కడి నుంచి ముందుకు సాగిపోయారు. ఈ వీడియోకిఅనే క్యాప్షన్ జోడించి, తన సంతోషాన్ని ఎమోజీల రూపంలో వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గత అక్టోబర్‌లో చిత్ర బృందం ఈ సినిమా ఫస్ట్ లుక్ టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ టీజర్‌లో జీడీ నాయుడు పాత్రలోకి మాధవన్ పూర్తిగా పరకాయ ప్రవేశం చేసినట్లు కనిపించారు. తన వర్క్‌షాప్‌లో తీవ్రంగా పనిచేస్తున్న శాస్త్రవేత్తగా ఆయన కనిపించారు. మొదట వెల్డింగ్ షీల్డ్‌తో ముఖం కప్పి ఉన్నా, ఆ తర్వాత దాన్ని తొలగించగా, కళ్లజోడుతో వయసు మళ్లిన గంభీరమైన అవతారంలో దర్శనమిచ్చారు. 'భారతదేశపు ఎడిసన్'గా పేరుగాంచిన జీడీ నాయుడు పాత్రలో ఆయన మేకోవర్ అద్భుతంగా ఉందని ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆ టీజర్‌ను పంచుకుంటూ, "జీడీ నాయుడు స్ఫూర్తి అధికారికంగా ఆవిష్కరించబడింది.

# ప్రభాస్ సినిమాలో రెండు సీన్లే అనుకున్నా

## : హీరోయిన్ మాళవిక మోహనన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్'. ఈ సినిమాతో మలయాళీ ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ తెలుగు తెరకు కథానాయికగా పరిచయం కానున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఈ చిత్రంలో తన పాత్ర గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు పెద్దగా ప్రాధాన్యం ఉండదనే అభిప్రాయం ఉందని, తాను కూడా మొదట అలాగే అనుకున్నానని ఆమె తెలిపారు. "ది రాజా సాబ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నాను. స్టార్ హీరో సినిమాలో అవకాశం అనగానే, రెండు పాటలు, నాలుగైదు సన్నివేశాలకే పరిమితం అనుకున్నాను. కానీ ఆ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని. ఈ సినిమాలో నాకు మంచి ప్రాధాన్యమున్న పాత్ర లభించింది. ఒక కథానాయికకు, అది కూడా తొలి తెలుగు సినిమాలోనే ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా గొప్ప విషయం" అని మాళవిక వివరించారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని, దీని కోసం తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని ఆమె అన్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ చిత్రంలో మాళవికతో పాటు నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కూడా ఇతర కథానాయికలుగా నటిస్తున్నారు.